

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటోగ్రఫీ.



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 234 పేజీలు - 08 వెల - 05/-


గురువారం 20-08-2026


## వెలిగొండ నిర్వాసితులకు సీఎం భరోసా..మరో

# రూ.200 కోట్ల పరిహారం విడుదల

**బాధితులకు శాసనసభ ప్రాంగణంలో చెక్కు అందించిన సీఎం చంద్రబాబు**

- వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం
- ఇప్పటివరకు నిర్వాసిత కుటుంబాలకు మొత్తం రూ.518 కోట్లు చెల్లింపు
- త్యాగాలు చేసిన నిర్వాసితులకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ
- ఏడు పునరావాస కాలనీల్లో వేగంగా మౌలిక వసతుల కల్పన



*దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభానికి సమీపిస్తున్న వేళ, ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇప్పటికే పలు దఫాలుగా పరిహారం అందించిన ప్రభుత్వం, తాజాగా మరో రూ.200 కోట్ల రూపాయల పరిహారాన్ని విడుదల చేసింది. ఈరోజు శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా నిర్వాసిత కుటుంబాల ప్రతినిధులకు ఈ చెక్కును అందజేశారు. ఈ విడుదలతో కలిపి ఇప్పటివరకు వెలిగొండ నిర్వాసితులకు ప్రభుత్వం రూ.518 కోట్ల మేర పరిహారం అందించినట్లయింది.*

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన రైతులు, నిర్వాసితుల త్యాగాలను ప్రభుత్వం ఎన్నటికీ మరవదని స్పష్టం చేశారు. "త్యాగం మీది, వారికి అండగా నిలవాల్సిన బాధ్యత మాది. వెలిగొండ నిర్వాసితులను గతంలో ఆదుకున్నది మా ప్రభుత్వమే, ఇప్పుడు కూడా అండగా నిలుస్తున్నాం. మిగిలిన పరిహారాన్ని కూడా వీలైనంత త్వరగా విడుదల చేస్తాం. మంచి చేసే ప్రభుత్వాలను ప్రజలు గుర్తించాలి" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అండగా నిలిచి, తమకు భరోసా కల్పించడం పట్ల నిర్వాసిత కుటుంబాలు హర్షం వ్యక్తం చేశాయి. ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు తెలిపారు.

**రూ.518 కోట్లకు చేరిన పరిహారం**

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ముంపునకు గురవుతున్న

మిగతా 2లో



# మంథనిలో పలు అభివృద్ధి

## పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు

- కోమటిరెడ్డి, తుమ్మల,శ్రీధర్ బాబు
- రూ.800 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు
- మంథని రోడ్ల అభివృద్ధి పనులను 18 నెలల్లో పూర్తి చేస్తాం

మంథని నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తోందని, గత రెండున్నరేళ్లలో సుమారు రూ.800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామని, ఈ పనులను 18 నెలల్లో పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మంథనిలోని గంగాపురి వద్ద రూ.20 కోట్లతో ఎన్ఏసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్,మంథని--రామగుండం నాలుగు

మిగతా 2లో

# ఎన్నికలకు సిద్ధంకండి..

## గెలుపే లక్ష్యంగా పని చేయండి: జగన్

- రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో జగన్ భేటీ
- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్న జగన్
- రాబోయే ఎన్నికల్లో వైసీపీదే విజయమని ధీమా

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రానున్న స్థానిక సంస్థల



2

# ఏపీకి కేంద్రం గుడ్ న్యూస్:

## గూడూరు జంక్షన్ కష్టాలకు చెల్లుచీటి

- గూడూరు-గుమ్మిడిపూండి మధ్య 3, 4వ రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రూ. 2,229 కోట్ల అంచనా వ్యయంతో 90 కిలోమీటర్ల మేర నిర్మాణం
- గూడూరు జంక్షన్‌లో రద్దీ తగ్గి, మరిన్ని రైళ్లకు అవకాశం
- నాలుగేళ్లలో ప్రాజెక్టు పూర్తి.. కృష్ణపట్నం, శ్రీహరికోటలకు మెరుగవనున్న కనెక్టివిటీ
- నిర్ణయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం




ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనం చేకూర్చే కీలకమైన రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. గూడూరు-గుమ్మిడిపూండి మధ్య 90 కిలోమీటర్ల మేర మూడో, నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (జజజూా) బుధవారం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2,229 కోట్లుగా నిర్ణయించారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం డబుల్ లైన్‌గా ఉన్న ఈ మార్గాన్ని నాలుగు లైన్లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా

మిగతాది 2లో




# జమ్మూకశ్మీర్

## భారత్‌లో అంతర్భాగం

- జమ్మూకశ్మీర్ భారత్‌లో కీలక భాగం అన్న అమెరికా రాయబారి సెర్గియో గోర్
- ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి కశ్మీర్‌లో పర్యటిస్తున్న యూఎస్ ప్రతినిధి
- భద్రత మెరుగుపడింది, ప్రయాణ ఆంక్షలు సడలించాలన్న రాయబారి
- ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాలతో భేటీ,

2లో



# కొత్త పార్టీ

## పెడుతున్నా: విజయసాయి

- వైసీపీలోకి రీఎంట్రీపై ఊహాగానాలకు తెరదించిన విజయసాయి రెడ్డి
- సొంతంగా కొత్త రాజకీయ పార్టీ పెడుతున్నట్లు అధికారిక ప్రకటన
- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రాజకీయ భవిష్యత్‌పై వ్యాఖ్యలు

2

మాజీ ఎంపీ వి. విజయసాయి రెడ్డి తన రాజకీయ పునః ప్రవేశంపై నెలకొన్న సందిగ్ధతకు తెరదించారు.

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు

# ఊరట..

- పెళ్లిపేరుతో లైంగికంగా వేధించారంటూ యువతి ఫిర్యాదు
- ప్రైవేట్ ఫొటోలతో కాంతారావు బ్లాక్‌మెయిల్ చేశారని ఆరోపణ
- రియల్ ఎస్టేట్ పేరిట రూ.రూ.4 లక్షలు తీసుకున్నారని ఆరోపణ
- ఇరుపక్షాల వాదనలు విని కేసు కొట్టివేసిన హైకోర్టు

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు తెలంగాణ



హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన లైంగిక వేధింపుల కేసును న్యాయస్థానం కొట్టివేసింది. పెళ్లి పేరుతో ఓ యువతిని లైంగికంగా వేధించారని

మిగతాది 2లో

# సీటు రగడ..

## సీఎం రేవంత్‌పై కొండా సుష్మిత సంచలన వ్యాఖ్యలు

**కొండా మురళికి ఎమ్మెల్సీ హామీ ఎందుకు అమలు కాలేదని ప్రశ్న**

- పరకాల టికెట్‌పై రేవంత్‌ను ప్రశ్నించిన కొండా సుష్మిత
- రేవూరికి టికెట్ ఎలా ఖరారు చేస్తారని నిలదీత
- టికెట్లను అధిష్ఠానమే నిర్ణయిస్తుందని స్పష్టీకరణ
- బీసీల పట్ల వివక్ష చూపుతున్నారని రేవంత్‌పై ఆరోపణలు

తెలంగాణ కాంగ్రెస్‌లో పరకాల అసెంబ్లీ టికెట్ వ్యవహారం మరోసారి వేడెక్కింది. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల పిలుపునిచ్చారు. దీనిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత తీవ్రంగా స్పందించారు. ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉండగానే అభ్యర్థిని ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మరోసారి టికెట్ ఇస్తామని రేవంత్‌రెడ్డి ఎలా చెబుతారని సుష్మిత నిలదీశారు. పరకాలలో రేవూరి ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు.

మిగతాది 2లో



# విశాఖకు ఏఐ హబ్..

## భారీగా ఉద్యోగాలు: లోకేశ్

**విశాఖ డేటా సెంటర్లపై అపోహలు వ్యాప్తి చేస్తున్నారన్న మంత్రి**

- డేటా సెంటర్లకు పోలవరం పారిశ్రామిక వాటా నుంచి నీటిని కేటాయిస్తామని స్పష్టత
- థర్మల్ పవర్ ప్లాంట్‌తో పోలిస్తే డేటా సెంటర్ల నీటి వినియోగం చాలా తక్కువని వివరణ
- నీటి వనరులపై ప్రభావం చూపుతాయని పౌర సంఘాలు, విపక్షాల ఆందోళన

2



# సీటు రగడ.. సీఎం రేవంత్‌పై కొండా సుష్మిత సంచలన వ్యాఖ్యలు

టికెట్ ఇస్తామని రేవంత్‌రెడ్డి ఎలా చెబుతారని సుష్మిత నిలదీశారు. పరకాలలో రేవూరి ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో టికెట్లను పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని, నేతలు కాదని అన్నారు. తన తండ్రి కొండా మురళిని రేవంత్‌రెడ్డి ఎందుకు పక్కన పెడుతున్నారని సుష్మిత ప్రశ్నించారు. కొండా మురళి సాధారణ నేత కాదని, కింగ్ మేకర్ అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్‌లో తొలుత కోరింది కొండా దంపతులేనని గుర్తుచేశారు. పీసీసీ చీఫ్ అయిన తర్వాత రేవంత్‌రెడ్డి తమ ఇంటికి వచ్చారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా రాకపోయినా కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని సుష్మిత పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఆ హామీ ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. సంగారెడ్డి టికెట్‌ను అధిష్ఠానం



నిర్ణయిస్తుందని చెప్పిన సీఎం.. పరకాల విషయంలో మాత్రం తానే ఎలా నిర్ణయం చెబుతారని నిలదీశారు. యువతకు టికెట్లు ఇవ్వాలని చెబుతూ రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇస్తామని చెప్పడం ఏంటని ఆమె ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం పదవిని కాపాడుకోవాలంటే నిబద్ధత అవసరమని వ్యాఖ్యానించారు. బీసీల పట్ల వివక్ష చూపుతున్నారంటూ ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపైనా సుష్మిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మరో 'పొంగు' ఉందని, ఆ పొంగు ఎక్కువ కాలం ఉండదని అన్నారు. ముఖ్యమంత్రి ఎవరో తెలియని పరిస్థితి ఉందంటూ విమర్శించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారాయి.

---

# ఏపీకి కేంద్రం గుడ్ న్యూస్: గూడూరు జంక్షన్ కష్టాలకు చెల్లుచీటి

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం డబుల్ లైన్‌గా ఉన్న ఈ మార్గాన్ని నాలుగు లైన్లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి, మరిన్ని ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడిపేందుకు వీలవుతుందని వివరించారు. దేశంలో అత్యంత రద్దీగా ఉండే చెన్నై-కోల్‌కతా, ఢిల్లీ-చెన్నై మార్గాలతో పాటు వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఈ ప్రాజెక్టు ఎంతో కీలకం కానుంది. ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించడంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తిరుపతి ఎంపీ గురుమూర్తి హర్షం వ్యక్తం చేశారు. ఈ అదనపు ట్రాక్‌లు ప్రాంతీయ అభివృద్ధికి, ప్రగతికి బాటలు వేస్తాయని పవన్ కల్యాణ్ పేర్కొంటూ కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపినందుకు రైల్వే మంత్రికి ఎంపీ గురుమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రాజెక్టుతో చేకూరే ప్రయోజనాలు

ఈ ప్రాజెక్టు పూర్తయితే గూడూరు జంక్షన్‌లో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుంది. చెన్నై, విజయవాడ, తిరుపతి వైపు వెళ్లే రైళ్ల రాకపోకలు సులభతరం అవుతాయి. ముఖ్యంగా పులికాట్ సరస్సు, నేలపట్టు పక్షుల సంరక్షణ కేంద్రం, శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్, కృష్ణపట్నం పోర్టు, శ్రీసిటీ వంటి కీలక ప్రాంతాలకు అనుసంధానం మెరుగుపడుతుంది. ప్రాజెక్టులో భాగంగా స్వర్ణముఖి నదిపై 360 మీటర్ల మెగా బ్రిడ్జితో సహా 21 ప్రధాన వంతెనలు, 127 చిన్న వంతెనలు నిర్మించనున్నారు. సుమారు నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనివల్ల ఏటా అదనంగా 21 మిలియన్ టన్నుల సరుకు రవాణా సామర్థ్యం పెరగడంతో పాటు, దాదాపు 61 లక్షల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా. పీఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు, మల్టీమోడల్ కనెక్టివిటీని మెరుగుపరచనుంది. పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం రూ.9,450 కోట్ల వ్యయంతో చేపట్టిన నాలుగు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులలో ఇది ఒకటి. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే దేశంలోని తూర్పు, దక్షిణ కారిడార్లలో సరుకు, ప్రయాణికుల రవాణా సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది.

---

# విశాఖకు ఏఐ హబ్.. భారీగా ఉద్యోగాలు: లోకేశ్

విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లపై కొందరు ఉద్దేశపూర్వకంగా అపోహలు సృష్టిస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. డేటా సెంటర్లకు అవసరమైన నీరు, విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందని, దీనివల్ల ప్రజలకు గానీ, సాగునీటికి గానీ ఎలాంటి ఇబ్బంది ఉండదని అసెంబ్లీ వేదికగా ఆయన హామీ ఇచ్చారు. నేడు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సుదీర్ఘంగా సమాధానమిచ్చారు.

### నీటి భద్రతపై పూర్తి స్పష్టత

డేటా సెంటర్లకు నీటి కేటాయింపులపై వస్తున్న ఆందోళనలు అనవసరమని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. "గోదావరి నుంచి ఏటా సగటున 3,000 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. విశాఖలో 6.5 గిగావాట్ల డేటా సెంటర్లు ఏర్పాటు చేసినా, వాటికి అవసరమయ్యేది కేవలం 3 టీఎంసీల నీరే. పోలవరం నుంచి గ్రావిటీ ద్వారా విశాఖకు తరలిస్తున్న నీటిని తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు కేటాయించాం. ఈ పారిశ్రామిక వాటా నుంచే డేటా సెంటర్లకు నీరు అందిస్తాం. నగర ప్రజల తాగునీటి వ్యవస్థ నుంచి ఒక్క చుక్క కూడా మళ్లించం. పైగా, ఇప్పుడు ఎయిర్ కూలింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలు అందుబాటులోకి రావడంతో నీటి వినియోగం గణనీయంగా తగ్గుతోంది" అని వివరించారు. రాబోయే 18 నెలల్లో పోలవరం నుంచి గ్రావిటీ ద్వారా విశాఖకు తాగునీరు అందిస్తామని, డేటా సెంటర్ల కోసం ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

### విద్యుత్ ఛార్జీల పెంపు ఉండదు

విద్యుత్ సరఫరా, ఛార్జీల విషయంలోనూ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ఉందని లోకేశ్ అన్నారు. ఒక గిగావాట్ థర్మల్ ప్లాంట్‌కు, డేటా సెంటర్‌కు వినియోగించే నీటి కన్నా పది రెట్లు ఎక్కువ అవసరమని, కానీ దాని గురించి ఎవరూ మాట్లాడరని ఆయన చురక అంటించారు. "డేటా సెంటర్లు తప్పనిసరిగా 70% గ్రీన్ ఎనర్జీనే వాడాలని స్పష్టమైన నిబంధన పెట్టాం. సౌర, పవన విద్యుత్‌ను వినియోగించుకునేలా ప్రోత్సహిస్తున్నాం. ప్రధాని మోదీ తెచ్చిన 'వన్ నేషన్-వన్ గ్రిడ్' విధానంతో రాయలసీమలో ఉత్పత్తి అయ్యే పునరుత్పాదక శక్తిని దేశంలో ఎక్కడికైనా పంపవచ్చు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలుమార్లు చెప్పారు. పైగా ఈ ఏడాది 13 పైసలు తగ్గించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది" అని లోకేశ్ గుర్తుచేశారు.

### 'విశాఖపట్నం' ఇక 'ఏఐ పట్నం'

డేటా సెంటర్ల రాకతో విశాఖ స్వరూపమే మారిపోతుందని, ఇది కేవలం కొన్ని ఉద్యోగాలకే పరిమితం కాదని మంత్రి తెలిపారు. "గూగుల్ వంటి దిగ్గజ సంస్థ విశాఖకు వస్తుండటంతో దాని చుట్టూ బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ (ఎకో సిస్టమ్) ఏర్పడుతుంది. కూలింగ్ సిస్టమ్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, ఫైబర్ తయారీ వంటి అనుబంధ పరిశ్రమలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు, ముఖ్యంగా రాయలసీమకు వస్తున్నాయి. ఒక్క కూలింగ్ ఎకోసిస్టమ్ వల్లే రాయలసీమలో 20,000 ఉద్యోగాలు రాబోతున్నాయి. లాజిస్టిక్స్, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ వంటి రంగాల్లోనూ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి" అని ఆయన పేర్కొన్నారు. కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ చెప్పినట్లుగా, విశాఖపట్నం ఇక 'ఏఐ పట్నం'గా మారబోతోందని, ఏఐకి సంబంధించిన కోర్సులతో ఒక అమెరికన్ విశ్వవిద్యాలయం కూడా ఇక్కడ ఏర్పాటు కానుందని వెల్లడించారు. 1995లో కంప్యూటర్లపై ఇలాంటి దుష్ప్రచారమే చేశారని, అప్పుడు ప్రభుత్వం వెనక్కి తగ్గి ఉంటే హైదరాబాద్ నేటి ఐటీ హబ్‌గా ఎదిగేది కాదని లోకేశ్ వ్యాఖ్యానించారు. అభివృద్ధి జరుగుతున్నప్పుడు పర్యావరణంపై కొంత భారం ఉంటుందని, కానీ దాన్ని కనిష్ఠ స్థాయికి తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. రాజకీయ లబ్ధి కోసం చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలను కోరారు.

# మంథనిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు

రామగుండం నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులకు రూ.21 కోట్లు, ఇతర ఆర్‌అండ్‌బీ రహదారి పనులకు రూ.97 కోట్లు, మంథని పట్టణంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రూ.15 కోట్లతో బీటీ రోడ్లు, రూ.9 కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో నాలుగు మండలాల లబ్ధిదారులకు రేషన్ (స్మార్ట్) కార్డులు, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులు, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, మైనార్టీలకు కుట్టుమిషన్లు, మహిళా స్వశక్తి సంఘాలకు చెక్కులను మంత్రులు పంపిణీ చేశారు. ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిన మహనీయుడు పీవీ నరసింహారావు, అజాతశత్రువు దుద్దిల శ్రీపాదరావు ప్రాతినిధ్యం వహించిన మంథని నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన సహచర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు మంథనికి రావడం సంతోషంగా ఉందన్నారు. మంథని నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ.800 కోట్లకు పైగా నిధులు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. నల్గొండలో కూడా ఇంత భారీగా నిధులు మంజూరు కాలేదన్నారు. గోదావరి నదిపై హై లెవల్ బ్రిడ్జికి రూ.125 కోట్లు, బైపాస్ రహదారికి రూ.162 కోట్లు, నావీ రహదారులకు రూ.203 కోట్లు, మంథని--ఓడేడు రహదారికి రూ.60 కోట్లు తదితర పనులకు నిధులు మంజూరు చేశామని చెప్పారు. మంథని నియోజకవర్గంలోని అన్ని రహదారి పనులను 18 నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రతి 15 రోజులకు మంథని రహదారి పనులపై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలందరికీ డబుల్ రోడ్డు సౌకర్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమాన్‌పూర్ నుంచి మంథని మున్సిపాలిటీ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి సుమారు రూ.200 కోట్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం తీసుకుని, వచ్చే 15 రోజుల్లో ప్రక్రియను పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. గంగాపురి వద్ద నిర్మిస్తున్న చీూజ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మహిళలు, యువతకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆరు నుంచి ఎనిమిది నెలల్లో కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి వివిధ కోర్సుల్లో శిక్షణ అందిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం లభించడం సాధ్యం కాదని, ప్రైవేట్ రంగంలో ఉపాధి పొందేందుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కూడా సుమారు రూ.200 కోట్ల పనులకు నిధులు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధితో పరిశ్రమలు, వ్యాపారాలు అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పేరును ూ×= ముసాయిదా జాబితాలో పరిశీలించుకోవాలని, ప్రతి ఓటు ముఖ్యమైనదేనని మంత్రి సూచించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి కష్టకాలంలో కూడా మంథని ప్రజలు తమ వెంట ఉన్నారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి రూ.800 కోట్ల నిధులు మంజూరు చేయడం కూడా తక్కువేనని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రతిభావంతుడని, ఏ పనినైనా పూర్తి చేయగల సామర్థ్యం ఆయనకు ఉందన్నారు. దివంగత శ్రీపాదరావుతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందని, శాసనసభ స్పీకర్‌గా ఆయన మంచి విలువలతో పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. మంథని అభివృద్ధి కోసం ప్రతి ముఖ్యమంత్రి నుంచి నిధులు తీసుకురావడంలో శ్రీధర్‌బాబు కృషి చేస్తున్నారని తెలిపారు. మంథని నియోజకవర్గంలో మంజూరైన అన్ని అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో నాణ్యతతో పూర్తి చేయాలని స్థానిక నాయకత్వానికి సూచించారు. శ్రీధర్‌బాబుకు మంచి పేరు వచ్చేలా స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రైతులు, మహిళలు, చేనేత కార్మికులకు అండగా నిలుస్తోందన్నారు. ఈ ఏడాది చిలకపచ్చ రంగులో నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు అందించామని, రూ.1 లక్ష కోట్ల విలువైన పంటలను కొనుగోలు చేశామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూలి మంథని ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యేగా ఎన్నికై, కాంగ్రెస్ అధిష్ఠానం ఆశీస్సులతో మంత్రిగా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. మంథని ప్రాంతానికి గత రెండున్నరేళ్లలో సుమారు రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మంథని పట్టణంలోని బ్రిడ్జి నుంచి బస్ డిపో వరకు రూ.15 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని, మానేరు నదిపై కూడా వంతెన మంజూరైందని చెప్పారు. మంథని మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గోదావరి నదిపై హై లెవల్ బ్రిడ్జి, అవసరమైన రహదారి విస్తరణ పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, రహదారి పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు ఊరట..

(మొదటి పేజీ తరువాయి)

కొట్టివేసింది. పెళ్లి పేరుతో ఓ యువతిని లైంగికంగా వేధించారని ఆరోపిస్తూ హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కాంతారావుపై కేసు నమోదైంది. తన ప్రైవేట్ ఫొటోలతో కాంతారావు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని యువతి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అలాగే రియల్ ఎస్టేట్ వ్యవహారం పేరుతో తన వద్ద నుంచి రూ.4 లక్షలు తీసుకుని మోసం చేశారని కూడా ఆమె ఆరోపించినట్లు తెలుస్తోంది. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కాంతారావును అదుపులోకి తీసుకున్నారు. తనపై నమోదైన కేసును సవాల్ చేస్తూ రేగా కాంతారావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ఆయనపై నమోదైన కేసును కొట్టివేసింది.

# ఎన్నికలకు సిద్ధంకండి.. గెలుపే లక్ష్యంగా పని చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నాయకులు, స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని విమర్శించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకు, దృష్టి మళ్లించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎన్నికలలో ప్రజల ఆమోదాన్ని అడ్డుకోవడానికి అధికార యంత్రాంగాన్ని, పోలీసులను ప్రయోగించే అవకాశం ఉందని, అన్నింటినీ ఎదుర్కొని పోరాటానికి సిద్ధం కావాలని నాయకులకు సూచించారు. వైసీపీకి ఉన్న ప్రజాదరణతో రాబోయే ఎన్నికల్లో విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. మరో ఏడాదిలో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు.

# కొత్త పార్టీ పెడుతున్నా: విజయసాయి

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎంపీ వి. విజయసాయి రెడ్డి తన రాజకీయ పునః ప్రవేశంపై నెలకొన్న సందిగ్ధతకు తెరదించారు. వైసీపీలోకి తిరిగి వెళ్తారంటూ జోరుగా సాగుతున్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పెడుతూ, సొంతంగా కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈరోజు తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. తన కొత్త పార్టీకి శ్రీవారి ఆశీస్సులు కోరినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విజయసాయి రెడ్డి వివరించారు. ప్రజల పక్షాన బలమైన గొంతుకను వినిపించేందుకే కొత్త పార్టీ పెడుతున్నానని స్పష్టం చేశారు. పార్టీకి సంబంధించిన పూర్తి వివరాలు, భవిష్యత్ కార్యాచరణను ఈ నెలలోనే విజయవాడలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడిస్తానని తెలిపారు. దేశం ఎల్‌నినో ప్రభావం లేకుండా సుభిక్షంగా ఉండాలని కూడా స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. గతేడాది తన రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయి రెడ్డి, ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటూ వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, కొన్ని నెలలకే ఆయన తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. రాజకీయాల్లోకి తిరిగి వస్తానని, సొంతంగా ఒక మీడియా సంస్థను కూడా ప్రారంభిస్తానని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. అప్పటి నుంచి సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ పలు జాతీయ, రాష్ట్ర అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ఇటీవల కాలంలో ఆయన తిరిగి వైసీపీ గూటికి చేరతారనే ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలోనే ఆయన స్పందిస్తూ.. తనది స్వతంత్ర భావజాలమని, ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా నిర్ణయం తీసుకుంటానని ట్విట్టర్ వేదికగా స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే 'భారత్ జన వికాస్' పేరుతో ఆయన పార్టీ పెట్టబోతున్నారంటూ సోషల్ మీడియాలో చర్చ జరిగింది. తాజాగా తిరుమలలో ఆయన చేసిన ప్రకటనతో ఈ ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే సొంత జెండాతో ఏపీ రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఖాయమైంది.

# వెలిగొండ నిర్వాసితులకు సీఎం చంద్రబాబు భరోసా..

## మరో రూ.200 కోట్ల పరిహారం విడుదల

ముంపునకు గురవుతున్న గ్రామాల్లోని నిర్వాసితులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో భరోసా కల్పిస్తోంది. ఇందులో భాగంగా, సొంతంగా ఇళ్లు నిర్మించుకున్న వారికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) కింద పరిహారం చెల్లిస్తున్నారు. గతంలో 2,557 కుటుంబాలకు ఓటీఎస్ కింద రూ.318 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. తాజాగా మరో 1,600 కుటుంబాలకు రూ.200 కోట్లను అందించింది. దీంతో మొత్తం 4,157 నిర్వాసిత కుటుంబాలకు రూ.518 కోట్ల పరిహారం అందింది. పరిహారంతో పాటు పునరావాసంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నిర్వాసితుల కోసం మొత్తం 7 పునరావాస కాలనీలను అభివృద్ధి చేస్తుండగా, ఇప్పటికే వేములకోట మినహా మిగిలిన 6 కాలనీలలో మౌలిక సదుపాయాల పనులు పూర్తయ్యాయి. విద్యుత్, తాగునీరు, రోడ్లు వంటి అన్ని వసతులు కల్పించడంతో నిర్వాసిత కుటుంబాలు తమకు కేటాయించిన ఇళ్లకు తరలివెళ్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం: అమెరికా రాయబారి కీలక వ్యాఖ్య



జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, ఇక్కడికి రావడం తనకు ఎంతో సంతోషాన్నిస్తోందని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు అనంతరం జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తున్న తొలి అమెరికా రాయబారి ఆయనే కావడం విశేషం. బుధవారం శ్రీనగర్‌లో ఆయన ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం అనంతరం సెర్గియో గోర్ మీడియాతో మాట్లాడుతూ, "భారత్‌లో ఇది అత్యంత కీలకమైన ప్రాంతం. నేను ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. ఇది ఎంతో రమణీయమైన ప్రదేశం" అని కొనియాడారు. కశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు మెరుగుపడిన నేపథ్యంలో, అమెరికా పౌరుల కోసం జారీ చేసిన ప్రయాణ హెచ్చరికలను (ట్రావెల్ అడ్వైజరీ) సడలించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పలువురు అమెరికన్లు ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారని వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా రాయబారి సెర్గియో గోర్, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో కూడా సమావేశం కానున్నారు. అనంతరం గురువారం ఆయన లద్దాఖ్‌లో పర్యటించనున్నారు. కాగా, కశ్మీర్ సమస్యలు ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన అంతర్గత విషయాలని, ఇందులో వాషింగ్టన్ జోక్యం అవసరం లేదని, అందుకే అమెరికా రాయబారితో ఈ అంశాలను ప్రస్తావించబోనని ఒమర్ అబ్దుల్లా ఈ పర్యటనకు ముందే స్పష్టం చేశారు.



## గోస్పాడు వైఎస్ఆర్ సిపి నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి..

పల్లె వెలుగు గోస్పాడు. నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలోని జిల్లెల్ల గ్రామ వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి జనార్దన్ రెడ్డి లకు గత నెల బైక్ పై వెళుతూ ఆక్సిడెంట్ కావడం జరిగింది. హాస్పిటల్ నందు చికిత్స పొంది నేడు జిల్లెల్ల గ్రామానికి చేరుకోవడంతో వారిని జిల్లెల్ల గ్రామంలో వారి నివాసంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పరామర్శించడం జరిగింది.

## టీడీపీ శిక్షణా తరగతులు విజయవంతంగా పూర్తి చేసుకున్న దూదేకుల ఉసేని కి ఘన సన్మానం.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం (మంగళగిరి) లో నిర్వహించిన 'తెలుగు చైతన్య వేదిక' యూనిట్ ఇన్‌ఛార్జ్‌ల శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని ప్రశంసా పత్రం (సర్టిఫికెట్) పొందిన నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండల టీడీపీ నాయకులు దూదేకుల ఉసేని (చిన్నవుశేనయ్య) ని నంద్యాల టీడీపీ కార్యాలయంలో ఘనంగా అభినందించారు. ఆగస్టు 13, 14 తేదీలలో మంగళగిరిలో జరిగిన బ్యాచ్ నెం. 18 శిక్షణా కార్యక్రమంలో దూదేకుల ఉసేని చురుకుగా పాల్గొని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతకంతో కూడిన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ , టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీ ఫయాజ్ దూదేకుల ఉసేని కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ , ఫయాజ్ లు మాట్లాడుతూ టీడీపీ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల పాత్ర కీలకమని తెలిపారు . శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు .

## రైతన్నలకు రాయితీపై గోకులం షెడ్లు, బహువార్షిక పశుగ్రాసం, బీమా సౌకర్యం..ఏ డి విక్టర్

పల్లె వెలుగు -?ప్యాపిలి ప్యాపిలి మండల పరిధిలోని రైతులు, పశుపోషకుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పశుసంవర్ధక శాఖ ద్వారా పలు కీలక రాయితీ పథకాలను అమల్లోకి తెచ్చినట్లు ప్యాపిలి మండల పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ఎస్. విక్టర్ తెలిపారు. మండలంలోని అర్హులైన రైతులందరూ ఈ క్రింది పథకాల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అయన మాట్లాడుతూ

పశువులకు నిరంతరం పోషకాహారం అందించేందుకు బహువార్షిక పశుగ్రాసాలను పెంచే రైతులకు విబిజీ రాంజీ పథకం ద్వారా ఉపాధి హామీ నిధుల నుంచి ఏడాది పాటు అయ్యే కూలీల వేతన ఖర్చులు మెటీరియల్ ఖర్చులను ప్రభుత్వం భరిస్తుంది. గొర్రెలు, మేకల పెంపకందారులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు పశు బీమా పథకాన్ని అందుబాటులోకి తెచ్చారు. దీనికింద ఒక సంవత్సర కాలానికి గాను ఏకంగా 85% రాయితీతో గొర్రెలు, మేకలకు బీమా సౌకర్యం కల్పిస్తున్నారు.సొంతంగా పశువుల షెడ్లు నిర్మించుకోలేని ఎస్సీ, ఎస్టీ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద పశుపోషకులను ఆదుకునేందుకు ప్రభుత్వం భారీ రాయితీ ఇస్తోంది: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 90% రాయితీతో 'గోకులం షెడ్డు' నిర్మాణం.గొర్రెలు,మేకలు కోళ్ల షెడ్ల నిర్మాణం కొరకు 70% రాయితీ అందజేయబడుతుంది. ఈ పథకాలకు సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు ప్రక్రియ కోసం ప్యాపిలి మండలంలోని జలదుర్గం, చిన్న పొదిల్లా, డి. ఉషనాపురం, రాచర్ల ప్యాపిలి పశువైద్యశాలల సిబ్బందిని వెంటనే సంప్రదించాలని డాక్టర్ ఎస్. విక్టర్ తెలియజేశారు. రైతులు ఈ లబ్ధిని పొంది ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

## డి ఎల్ డి ఓ అన్వరా బేగం ఆకస్మిక సందర్శన



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 19 : ఆత్మకూరు డి ఎల్ డివో అన్వరా బేగం బుధవారం బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆకస్మికంగా సందర్శించారు. గ్రామాలలో ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించి రిజర్వేషన్ ఖరారుకుగాను, నిర్వహించే గుర్తింపు విధానంపై సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకుగాను, ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రజలు ఏ విధంగా వినియోగించుకుంటున్నారు అన్న అంశంపై ప్రత్యక్షంగా డి ఎల్ డి ఓ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గాయత్రి, కార్యదర్శి రాజశేఖర్ ఉన్నారు.

## డబ్బులు ఐదు రెట్లు అవుతాయి" అని ఆశ చూపితే నమ్మొద్దు.

**ఎన్ టి ఎల్ వంటి ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ / టాస్క్ యాప్‌లతో అప్రమత్తంగా ఉండండి.**
**సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి: నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్.**



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా ప్రజలు ఆన్‌లైన్ పెట్టుబడులు, మనీ ఎర్నింగ్ యాప్‌లు, టాస్క్ యాప్‌ల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ సూచించారు.

ఎన్ టి ఎల్ యాప్ వంటి ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్/టాస్క్ స్కామ్‌లలో తక్కువ సమయంలో పెట్టుబడి పెట్టిన డబ్బు రెట్టింపు, ఐదు రెట్లు అవుతుందని ఆశ చూపి ప్రజల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడే అవకాశం ఉందని ఎస్పీ గారు హెచ్చరించారు.

**వాట్సాప్.. టెలిగ్రామ్.. సోషల్ మీడియా ప్రకటనలే మొదటి అడుగు.**

సైబర్ నేరగాళ్లు ముందుగా వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను సంప్రదిస్తారు.

"కొన్ని నావల్స్ ,యూట్యూబ్ వీడియోలకు,లైక్ చేయండి", "రివ్యూలు రాయండి", "రోజుకు ?1,000 నుంచి ?5,000 వరకు సంపాదించండి" అంటూ ఆకర్షణీయమైన ఆఫర్లు చూపిస్తారు.

మొదట చిన్న చిన్న టాస్క్‌లు ఇచ్చి ?150, ?500 వంటి మొత్తాలను బాధితుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసి, యాప్‌పై నమ్మకం కలిగిస్తారు.

నమ్మకం వచ్చిన తర్వాత అసలు మోసం మొదలు బాధితుడు నమ్మిన తర్వాత విఐపి ట్రేడింగ్, పవర్ బ్యాంక్ ఇన్వెస్ట్మెంట్, హైగ్ రిటన్ ఇన్వెస్ట్మెంట్ వంటి పేర్లతో ఎక్కువ లాభాల కోసం ?10,000 నుంచి లక్షల రూపాయల వరకు డిపాజిట్ చేయాలని ఒత్తిడి చేస్తారు.

యాప్‌లో పెట్టుబడికి భారీ లాభాలు వచ్చినట్లు చూపిస్తారు. అయితే ఆ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకునే సమయంలో అసలు మోసం బయటపడుతుంది.

"టాక్స్ కట్టాలి.. ఫీజు చెల్లించాలి" అంటూ మరోసారి దోపిడీ

డబ్బును విత్‌డ్రా చేయాలంటే కంపెనీ ట్యాక్స్, పర్సనల్ ఇన్కమ్ టాక్స్, విత్డ్రాల్ ఫీ, ప్రాసెసింగ్ ఫీ వంటి పేర్లతో మరింత డబ్బు చెల్లించాలని కోరుతారు. ఇలా బాధితుల నుంచి మళ్లీ మళ్లీ డబ్బులు వసూలు చేసిన అనంతరం యాప్ పనిచేయకుండా చేయడం లేదా నిందితులు అందుబాటులో లేకుండా పోవడం వంటి పరిస్థితులు ఏర్పడవచ్చు.

**ప్రజలు తప్పనిసరిగా గుర్తుంచుకోవాల్సినవి**

తక్కువ సమయంలో భారీ లాభాలు వస్తాయని చెప్పే ఆన్‌లైన్ పెట్టుబడులను గుడ్డిగా నమ్మవద్దు.తెలియని వ్యక్తులు పంపే యాప్‌లు, ఏపీకె ఫైళ్లు, లింక్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు.

వాట్సప్/టెలిగ్రామ్ గ్రూపుల్లో వచ్చే పెట్టుబడి ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

ఓటిపి, యూపీఐ పిన్, ఏటీఎం పిన్, సి వి వి బ్యాంక్ ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించకూడదు.

యాప్‌లో లాభాలు కనిపిస్తున్నాయని మాత్రమే అది నిజమైన లాభం అని భావించవద్దు.

విత్‌డ్రా కోసం ముందుగా పన్ను లేదా అదనపు ఫీజు చెల్లించమని అడిగితే అప్రమత్తం కావాలి.

**డబ్బులు పోయిన వెంటనే 1930కు కాల్ చేయండి**

ఆన్‌లైన్ మోసానికి గురైనట్లు గుర్తించిన వెంటనే కేంద్ర ప్రభుత్వ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి.

మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే, డబ్బు వెళ్లిన ఖాతాలను గుర్తించి సంబంధిత మొత్తాన్ని హోల్డ్/ఫ్రీజ్ చేయించేందుకు పోలీసులు మరియు సంబంధిత సంస్థలు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. అలాగే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసి, మోసానికి సంబంధించిన అన్ని ఆధారాలను భద్రపరచాలి. ఈ ఆధారాలను సిద్ధంగా ఉంచాలి 1).మోసగాళ్ల మొబైల్ నంబర్లు

వాట్సాప్/టెలిగ్రామ్ చాట్ వివరాలు

2).యాప్/వెబ్‌సైట్ వివరాలు

స్క్రీన్‌షాట్లు

3).బ్యాంక్ స్టేట్‌మెంట్లు

యూపీఐ/బ్యాంక్ ట్రాన్సాక్షన్ ఐడి లు

4).చెల్లింపు రసీదులు

మోసగాళ్లు పంపిన లింకులు, ప్రకటనలు

అదేవిధంగా బాధితులు వెంటనే తమ బ్యాంకును సంప్రదించి జరిగిన మోసాన్ని తెలియజేసి, సైబర్ క్రైమ్ ఫిర్యాదు ఏ సి కె నంబర్ అందజేసి, సంబంధిత మోసపూరిత లావాదేవీపై బ్యాంకు నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు/వివాద పరిష్కార ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు.

**జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ విజ్ఞప్తి**

"అతి తక్కువ సమయంలో ఎక్కువ లాభం" అనే ఆశే సైబర్ మోసగాళ్ల ప్రధాన ఆయుధం.ప్రజలు అత్యాశకు లోనుకాకుండా, ఏదైనా ఆన్‌లైన్ పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థ యొక్క విశ్వసనీయత, చట్టబద్ధత, పెట్టుబడి విధానం తదితర అంశాలను పరిశీలించాలని ఎస్పీ సూచించారు.

అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి రక్షణ.మోసం జరిగితే ఆలస్యం చేయకండి -- వెంటనే 1930కు కాల్ చేయాలని ఎస్పీ తెలిపారు.

## కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటోగ్రఫీ.

**☛నంద్యాల పట్టణంలో ఫోటోగ్రాఫర్స్ కాలనీ ఏర్పాటు చేయాలి.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్కే కలర్ ల్యాబ్ పక్కన మధు మిక్సింగ్ యూనిట్ వద్ద కాలగర్భంలో కలిసిన చరిత్ర సజీవంగా నిలిపే ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ డాగ్యూర్ 187వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మోహన్,మధు మిక్సింగ్ అధినేత మధు. ఆర్కే కలర్ ల్యాబ్ మేనేజర్ శేఖర్ సీనియర్ ఫోటోగ్రాఫర్ పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం. సీనియర్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాషా, సిపిఐ జిల్లాసహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ

ప్రపంచంలో అందమైన సృష్టి సంపద వాతావరణన్ని చూసే కంటికి దృ ష్టి ఉంటే చాలు చూపే కెమెరాకు సృష్టి అంత అందంగా కనిపిస్తుందని ఫోటోగ్రఫీ కళా సైన్స్ మరి దాని చరిత్రను గుర్తు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఫోటోగ్రాఫర్ నేడు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ఉప ఎన్నికల సమయంలో



నంద్యాలకు వచ్చినప్పుడు నంద్యాలలో ఉన్న ఫోటోగ్రాఫర్స్ లకు సబ్సిడీలో కూడిన రుణాలు ఇస్తామని వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఫోటో గ్రాఫర్స్ కాలనీ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీని నేటి వరకు కూడా అమలు కాకపోవడం బాధాకరమని ప్రతి ఫోటోగ్రాఫర్ వివాహ సందర్భాముగా విధి నిర్వహణలో అనేక ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోకుండా ముందుకు సాగుతున్నారని, కానీ వారికి ప్రమాద బీమా కూడా లేకపోవడం వారి కుటుంబాలు తీవ ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదనతో అన్నారు.

పట్టణంలో స్థానిక మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఫోటోగ్రాఫర్ల సాధకబాదాలను గుర్తించాలని వారికి ఇళ్ల స్థలాలు లేనివారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా ఆదుకోవాలని బ్యాంకుల ద్వారా వాళ్లకి సబ్సిడీ రుణాలు అందజేయాలని ప్రతి ఫోటోగ్రాఫర్ కు ప్రమాద బీమాను వర్తింపజేయాల కృషి చేయాలని పై నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్స్ ఫోటోగ్రాఫర్స్ డి. చిన్న సుభాన్ భాష మోహన్ రావు జాకీర్ మధు లింగాధర్ మహిరా భాష తదితరులు పాల్గొన్నారు.

## శ్రవణ లోపంతో బాధపడుతున్న నిరుపేద కార్మికుడికి శ్రవణ యంత్రం (హియరింగ్ ఎయిడ్) అందజేత.

**☛స్పందించి సాయం అందించిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణ స్వామి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని రాజ్ టాకీస్ సమీపంలో గల రజాక్ ఏజెన్సీస్ సైకిల్ షాపులో పనిచేస్తున్న నూర్ ఖాజా అనే నిరుపేద కార్మికుడికి శ్రవణ లోపం ఉన్నట్లు తెలుసుకున్న నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి. ఫిరోజ్ తక్షణమే స్పందించారు. నూర్ ఖాజా తీవ్రమైన వినికిడి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకురాగా, మానవతా దృక్పథంతో ఫిరోజ్ ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న



ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణ స్వామి దృష్టికి తీసుకెళ్లారు. చైర్మన్ నారాయణ స్వామి సహకారంతో వెంటనే నూర్ ఖాజా కు అవసరమైన ఉచిత శ్రవణ యంత్రాన్ని (హియరింగ్ ఎయిడ్) మంజూరు చేయించారు. ఈ రోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూర్ ఖాజాకు ఈ శ్రవణ యంత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా బాధితుడు నూర్ ఖాజా మాట్లాడుతూ తన సమస్యను విని స్పందించి, వినికిడి యంత్రాన్ని అందించేందుకు సహకరించిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కి మరియు రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణ స్వామి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నిరుపేదల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న టీడీపీ నాయకత్వానికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

# మనిషిని ప్రేమించు మనుగడను నడిపించు




పల్లె వెలుగు:ఓ మనిషి నీజీవితం కరిగే మంచు ముక్క లాంటిది కరుగక ముందే సమాజం సేవలోజ్యోతివి కావాలి. చీకటిని చేధించాలి.ఓ మనిషి స్వార్థపు సంకెళ్లు తెంచుకొని ముందుకురాతోటి మనిషి గుండె చప్పుడువిను కరుణ గుండెల్లో నింపుకొని మానవీయతను చాటుకోడబ్బు హోదా నేడు ఉంటాయి రేపు పోతాయి.నువ్వు పంచిన ప్రేమ చూపిన కరుణే శాశ్వతంగా మిగులుతాయి.ఆకలితో ఉన్న ముఖంలో నవ్వును పూయించి చూడుఆనవ్వులో దైవత్వాన్ని దర్శించి చూడు కనుల నీరు తుడిచే చేతికి వైకల్యం లేదు ఆకలి తీర్చే మనసుకి కులము లేదు.సహాయం కోరే ఆర్తుడికి ప్రాంతం అడ్డురాదు.ఆదుకునే మానవత్వానికి మతం అవసరం లేదు.కల్లోల జగతిలో శాంతి కపోతానివి కావాలి.కల్లోల జగతిలో కరుణామృతునివి కావాలి.నీవు స్వార్థపు చీకటిని చీల్చే వెలుగువు నువ్వవాలి.మారణ హోమాల మధ్యన శాంతి గీతాన్ని ఆలపించాలి.కన్నీటి సముద్రాలపై మానవతా వంతెన నిర్మించాలి.సరిహద్దులు దాటి ప్రవహించే నిరంతర నదివి కావాలి.ఆకలితో అలమటించే ప్రాణానికి అన్నపు ముద్దగా మారు.కష్టాల్లో ఉన్న ప్రాణానికి రక్షణ కవచనం కావాలి.జాతి భేదం మరచి జీవకారణ్యం పంచాలిచేసే సాయములో ఆడంబరంవద్దు.ఆత్మీయత ఉంటే చాలుపలికే పలుకుల్లో ద్వేషం వద్దుఓదార్పు ఉంటే చాలు.తోటి మనిషిని నవ్విస్తూనే నీ జన్మను తరింప చేయాలి.బాధలో ఉన్న గుండెకు ఓదార్పు ఇవ్వడమే పరమార్థం కరిగిపోయే ప్రాణానికి అండగా నిలబడడమే యదార్థం.మనుషులంతా ఒకటే అన్న సత్యాన్ని జగతికి చాటాలి ప్రాణం పోయే లోపు పరుల కొరకు బతకడమే జీవిత పరమార్థం సహాయ పడే ప్రతి చేయి దేవుడి గుడితో సమానం రా కరచాలనం చేయి లోకాన్ని ప్రేమిద్దాం.మానవత్వమే విశ్వాసంగాకొత్త చరిత్ర లిఖిద్దాం లోకంలో శాంతిని నింపుదాం.మానవత్వమే శ్వాసగా మన ఉనికిని కాపాడుకుందాం.మనసున్న మనుషులుగా బతకడమే అసలైన మానవీయత అడుగు ముందుకెయ్యి.నేడు నువ్వు పంచే ఆత్మీయతరేపటి నవ సమాజానికి పునాదిఅవుతుంది.మనుషులంతా ఒకటే అని చాటుదాం మానవత్వమే శ్వాసగా విశ్వమంతట ప్రేమను పంచుదాం.(ఆగస్ట్ 19 అంతర్జాతీయ మానవతా దినోత్సవం సందర్భంగా తోటి మనుషులపై ప్రేమను సేవానిరతిని చాటాలి అన్న సూక్తిని స్పూర్తిగా తీసుకొని రాసిన కవిత)నేదునూరి కనకయ్య అధ్యక్షులుతెలంగాణ ఎకనామిక్ ఫోరం తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం ఆర్థికంవేత్త రచయిత హైదరాబాద్.

# జర్నలిస్టులకు రైల్వే రాయితీ విషయం ప్రధాని దృష్టికి తీసుకెళతా

**● అమలయ్యేందుకు తప్పకుండా కృషి చేస్తా ● ఎంపీ బస్తిపాటి నాగరాజు ● ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎంపీకి వినతి పత్రం అందజేత**

కర్నూలు, ఆగస్టు 19. పల్లె వెలుగు:కరోనా సమయంలో రద్దు చేసిన జర్నలిస్టు రైల్వే రాయితీని పునరుద్ధరించాలని ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈఎన్.రాజు, రాష్ట్ర సమితి సభ్యుడు వైవీ కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణారెడ్డి, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి కోరారు. ఈ మేరకు కర్నూలు జిల్లా కేంద్రంలోని సమాచార శాఖ కార్యాలయ ఆవరణలో బుధవారం జరిగిన ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1959 నుంచి జర్నలిస్టులకు రైల్వే ప్రయాణ ఛార్జీల 50 శాతం రాయితీ అప్పటి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తూ వచ్చిందన్నారు. 2010 లో జర్నలిస్టులతో పాటు వారి భార్య, పిల్లలకు కూడా రాయితీని వర్తింపజేశారన్నారు. అయితే కరోనా సమయం లో జర్నలిస్టుల తో పాటు అందరికి రాయితీలు రద్దు చేశారన్నారు. అయితే కరోనా తగ్గిన తర్వాత ఒక్క జర్నలిస్టు రాయితీ మాత్రం రద్దు నుంచి మినహాయింపునకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రధానితో






చర్చించి రైల్వే రాయితీ తిరిగి కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఎంపీ స్పందిస్తూ.. జర్నలిస్టుల రైల్వే రాయితీ సమస్యను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళతానని, 20వ తేదీ సికింద్రాబాద్ లో కేంద్ర మంత్రులు, ఎంపీలతో కీలక సమావేశం ఉందని, ఈ విషయాన్ని అక్కడ ప్రస్తావించి న్యాయం చేకూరేలా ప్రయత్నం చేస్తానని హామిచ్చారు. జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులు కూడా కూటమి చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

ఎంపీని కలిసిన వారిలో నగర అధ్యక్ష, కార్యదర్శులు చిన్న నాగేశ్వర రావు, బీ మల్లికార్జున, నాయకులు హరికృష్ణ, ఏపీ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ఎండీ రఫీ, జిల్లా అధ్యక్షుడు ఎన్ సుధాకర్, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత వాడ లపై నిర్లక్ష్యం

## తగదు కె.వి.పి.ఎస్, సి.ఐ.టి.యు, డివైఎఫ్ఐ .

**☛నెల రోజులైనా మురికి కాల్వలు శుభ్రం చేయడం లేదు.**

**☛కంపు లోనే జీవిస్తున్నాం. అనారోగ్యల బారిన పడుతున్న ఎవరూ పట్టించుకోలేదు.ప్రజల ఆవేదన.**

**☛నూనెపల్లి హరిజన వాడలో డ్రైనేజీ సమస్యలు తిష్ట.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల జిల్లా కేంద్రంలోని నూనెపల్లి హరిజన పేట లొ పారిశుధ్యం చాలా అధ్వాన్నంగా,తీవ్రంగా ఉంది.కానీ డ్రైనేజి సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నూనెపల్లి - హరిజన పేటలో మురికి కాల్వలు తీసే నాధుడే కరువయ్యారని తెలిపారు . నెలకు ఒక్కరోజు, 2 నెలలకు ఒక్కసారి మురికి కాల్వలు తీసిపోతున్నారని, మళ్లీ వాళ్లు వచ్చేవరకు మురికి కాల్వలలో చెత్త, చెదారం పేరుకుపోవాల్సిందే నాని, కాలువలు రెగ్యులరగా తీయకపోవడంతో దూర్వసన తో అల్లాడిపోతున్నామని అక్కడి దళితులు అన్నారు . సామాజిక శాంఖారావం లొ భాగంగా పాదయాత్ర కు వెళ్లిన నాయకులకు తమ సమస్యలను వివరించారు.ఇక్కడ కాలనీ లలో చిన్న చిన్న సందుల్లో ఉన్న కాలువలు తీయకపోవడంతో వర్షం పడితే చాలు డ్రైనేజి నుండి వచ్చే నీళ్లు,



వర్షపు నీరు మోకాళ్ల వరకు వస్తుందని బయటికి రావాలంటే ఇబ్బందిగా ఉంటుందని, అక్కడి నివాసిత ప్రజలు నాయకులతో వాపోయారు. మీరైనా పట్టించుకోండి మాసమస్యలు పరిష్కరించండి అంటూ నాయకులతో మోర పెట్టుకున్నారు. నెలలు తరబడి మురికి కాల్వలు సిల్ట్ తీయకపోవడంతో దుర్వాసనతో అల్లాడిపోతున్నామని స్థానికంగా దళిత ప్రజలు వాపోతున్నారని అన్నారు . ప్రతి ఇంటికి మంచి నీరు అందేలా పైపు లైన్ వేయాలని, కుళాయి లను వెయ్యాలని మున్సిపల్ అధికారుల చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని, ఇంటి పట్టాలు చూపాలని చెప్పుతూ కాలయాపన చేస్తున్నట్లు మరో వ్యక్తి నాయకులకు సమస్యను విన్నమించారు. ఈ కార్యక్రమం లొ కె.వి.పి.ఎస్ జిల్లా నాయకులు లక్ష్మణ్, పుల్లా నరసింహులు, సిఐటియు సీనియర్ నాయకులు తోట. మద్దులు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కే మహమ్మద్ గౌస్ పి వెంకట లింగం డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ వీరితోపాటు శ్రీనివాసులు, వెంకటరావు, షఫీ, జాకీర్ పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు తక్షణమే హరిజన పేటలో నెలకొన్న డ్రైనేజి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హరిజన వాడలపైన అధికారులు, ప్రజా ప్రతినిధులు చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించాకుంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చెప్పడతామని అన్నారు. పీవీ నగర్ ప్రజలకు నష్టం కలిగించే డంప్ యార్డ్ ని ఎత్తివేసెంతవరకు పోరాటం చేద్దాం అని అన్నారు . భావితరాలను కాపాడుకుందామని, ప్రజలకు, దళితుల కు అనారోగ్యాల బారిన పడేలా దుర్వాసన వచ్చే డంప్ యార్డ్ ని ఎత్తి వెయ్యాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసము ఈ నెల 24వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే దళితవాడలోని సమస్యలను పరిష్కారం చేయడం కోసం ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో సీఐటీయూ, కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి నిదర్శనం: వడ్డెర బిడ్డ దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి -- కూటమి ప్రభుత్వానికి వడ్డెర సమాజం ధన్యవాదాలు!

పల్లె వెలుగు -ప్యాపిలి బీసీ, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ కూటమి ప్రభుత్వం మరోసారి నిరూపించిందని గవర్నర్ కోటా కింద అనంతపురం జిల్లాకు చెందిన వడ్డెర సామాజిక వర్గ నాయకురాలు దళవాయి రమాదేవిని ఎమ్మెల్సీగా నామినేట్ చేయడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర సమాజంలో తీవ్ర ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. ?వడ్డెర కులస్తులను చట్టసభల్లోకి పంపి, వారి గళాన్ని శాసనమండలిలో వినిపింపజేస్తామని గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకుగానూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువగళం ప్రతిధ్వని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వడ్డెర సామాజిక వర్గం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అఖిలభారత వడ్డెర సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు టీడీపీ రాష్ట్ర యువ నాయకులు చల్లా అనుదీప్ కుమార్ మాట్లాడుతూ... “మాట ఇస్తే మడమ తిప్పని నైజం మన తెలుగుదేశం పార్టీది. సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో, పాలనలో వెనుకబడిన వర్గాలకు అగ్రతాంబూలం ఇస్తూ, వడ్డెర కులానికి సముచిత గౌరవం కల్పించిన ప్రజా నాయకులకు వడ్డెర సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది” అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా ఎంపికైన శ్రీమతి దళవాయి రమాదేవి ఈ సందర్భంగా వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. వడ్డెర సామాజిక వర్గానికి గుర్తింపునిచ్చి శాసనమండలిలో స్థానం కల్పించడం ద్వారా నిజమైన సామాజిక న్యాయం నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు.

# కీటక జనిత వ్యాధుల నియంత్రణపై రాష్ట్ర ఎంటమాలజిస్ట్ ఆకస్మిక తనిఖీలు



పోరుమామిళ్ల, ఆగస్టు 19 ( పల్లె వెలుగు ): రాష్ట్ర ఎంటమాలజిస్ట్ పి. కొండారెడ్డి బుధవారం కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోరుమామిళ్ల సామాజిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబొరేటరీల్లోని రికార్డులు, నివేదికలను పరిశీలించారు. ఫీల్డ్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు, ఎం పీ హెచ్ ఏ ల వద్ద ఉన్న యాక్టివ్ బ్లడ్ సాంపిల్స్‌తో పాటు సంబంధిత రికార్డులను పరిశీలించారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ, లార్వాల్ సర్వే, ఫీవర్ సర్వేలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ల్యాబ్ టెక్నీషియన్లకు మలేరియా స్లైడ్ పరీక్ష విధానంపై సూచనలు అందించారు. రాష్ట్ర ఎంటమాలజిస్ట్‌తో పాటు సబ్‌యూనిట్ ఆఫీసర్ టి. నరసింహారెడ్డి పాల్గొని జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంపై వివరించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యులు సాయితేజ, ల్యాబ్ టెక్నీషియన్లు స్వాతి, ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు రామతీర్థం, జయరామిరెడ్డి, సాధు సత్యనారాయణ, స్వామిరంగయ్య తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# హోటల్ కోర్సులకు దరఖాస్తులు.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. తిరుపతిలోని రాష్ట్ర హోటల్ నిర్వహణ సంస్థలో 2026--27 విద్యా సంవత్సరానికి హోటల్ నిర్వహణ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి డాక్టర్ ఏ. సునీల్ కన్నా తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులకు మూడేళ్ల హోటల్ నిర్వహణ డిగ్రీ, పదో తరగతి ఉత్తీర్ణులకు ఆహార తయారీ, ఆహార పానీయాల సేవా కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శిక్షణతో పాటు ప్రముఖ హోటళ్లలో ప్రాయోగిక శిక్షణ కల్పిస్తామని పేర్కొన్నారు. వయోపరిమితి లేదని, శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు, బ్యాంకు రుణం, బాలబాలికలకు ప్రత్యేక వసతి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. దరఖాస్తులను ఈనెల 29లోపు పంపాలి. వివరాలకు 9701343846, 9100558006, 9700440604 నంబర్లను సంప్రదించాలని సూచించారు. అడ్మిషన్ ఇన్‌చార్జి కె. శివరామకృష్ణ, పరిపాలనా అధికారి ఎస్. భార్గవి పాల్గొన్నారు.

# మహిళల రక్షణ కోసమే శక్తి యాప్

కొత్తపల్లి - : మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన “ శక్తి యాప్ మరియు శక్తి వాట్సాప్ సేవలను వినియోగించుకోవాలని శక్తీ టీం సిబ్బంది పాములపాడు ఏఎస్ఐ షేక్ నూర్ అహమ్మద్, ఉమెన్ హోమ్ గార్డ్ సుప్రియలు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనం లో మండల పొదుపు సంఘం,మహిళా లీడర్ల కు ఏపీఎం పుల్లయ్య ఆధ్వర్యంలో “ శక్తీ యాప్ అవేర్నెస్ ప్రోగ్రాంన్నీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కొరకై శక్తి యాప్ మరియు శక్తి వాట్సాప్ నంబర్ 7993485111 గురించి తెలిపారు ఈ యాప్ లో మహిళల రక్షణకై ఏర్పాటు చేసిన పోక్సో చట్టం గురించి, బాల్యవివాహాలు, చిన్న పిల్లలపై నేరాలు జరగకుండా ఆపుటకు 1098 ఫిర్యాదు చేయాలని, బాల్య వివాహాలను చేస్తునట్లయితే 112 , 1098 గాను ఉమన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112, 100 సైబర్ క్రైమ్ జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయలన్నారు ఫేక్ కాల్స్ వల్ల మెసేజ్ ల వల్ల జాగ్రత్తగా ఉండాలన్నారు ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లలలో శక్తీ యాప్ డౌన్ లోడ్ చేసుకొని అత్యవసర సమయాలలో శక్తీ యాప్ ను వాడాలని ,శక్తీ యాప్ ను మహిళలు రక్షణ కొరకై తప్పకుండా ఉపయోగించుకోవాలన్నారు పొదుపు మహిళలతో యాప్ ను డౌన్లోడ్ చేయించి వారికి అవగాహన కల్పించమన్నారు. అదేవిధంగా మోటార్ సైకిళ్లను నడిపేటప్పుడు ఖచ్చితంగా తలకు రక్షణగా “ హెల్మెట్ “ పెట్టుకొని ప్రయాణం చేయాలని సూచించారు

# స్థానిక ఎన్నికలకు ముందస్తు ప్రణాళిక.

## ఏర్పాట్లు వేగవంతం చేయాలి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా,



నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికతో సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సూచించారు.
ఎన్నికల ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాలు, మౌలిక వసతులను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీరాజ్, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ రాజకుమారి గణియా వివరించారు. జిల్లాలో 12 జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల తనిఖీ కొనసాగుతోందని తెలిపారు. రిజర్వేషన్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల గుర్తింపును ఆగస్టు 22లోగా పూర్తి చేస్తామన్నారు. పంచాయతీరాజ్ పరిధిలో 20 వార్డులకు సమగ్ర ఓటర్ల జాబితా ప్రచురించామని, 7 ఎంపీటీసీ స్థానాల ప్రతిపాదనలు పంపామని తెలిపారు. పట్టణ స్థానిక సంస్థల సమగ్ర ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 3న ప్రచురించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర సామగ్రిని ముందుగానే సిద్ధం చేయాలని, సున్నిత ప్రాంతాల్లో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ప్రయాణికుల భద్రతలో డ్రైవర్లదే కీలక పాత్ర.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంలో




డ్రైవర్ల పాత్ర కీలకమని జిల్లా పర్యాటక శాఖ అధికారి డాక్టర్ ఏ. సునీల్ కన్నా అన్నారు.
కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్లో టాక్సీ, బస్సు, ఆటో డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని పుణ్యక్షేత్రాలకు వచ్చే యాత్రికులతో మర్యాదగా వ్యవహరించడం, వారి అవసరాలను తీర్చడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.
పర్యాటక శాఖ శిక్షణ కార్యక్రమ సమన్వయకర్త బి. జస్వంత్ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాల్లో సేవలందించే డ్రైవర్లకు అవగాహన కల్పించడమే కార్యక్రమ ఉద్దేశమన్నారు. తిరుపతికి చెందిన అధ్యాపకులు డాక్టర్ వి. తిమ్మప్ప, భార్గవి, శివరామకృష్ణలు పర్యాటకులతో వ్యవహరించే విధానం, ప్రమాదాల సమయంలో స్పందించే తీరుపై శిక్షణ ఇచ్చారు. అనంతరం డ్రైవర్లకు ధ్రువపత్రాలు అందజేశారు.

# వరి పంటలో అధిక వేర్ల అభివృద్ధికి మరియు భూసారాన్ని పెంపొందించడానికి 'మైకోహిల్ ' వినియోగం

వరి పంటలో మరియు అన్ని రకాల పంటలలో అధిక వేర్లు అభివృద్ధి చెంది, మంచి దుబ్బ






రావడానికి హేరంబ కంపెనీకి చెందిన మైకోహిల్ ఉత్పత్తిని రైతులు వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హేరంబ కంపెనీ ప్రతినిధులు బుధవారం హోళగుందలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటలో వేర్ల అభివృద్ధి, మొక్కల ఎదుగుదల, మంచి దుబ్బ మరియు భూసారాన్ని పెంపొందిందించి మొక్కలకు పోషకాలు లభ్యతను మెరుగుపరిచడానికి మైకోహిల్ వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పంట ప్రారంభ దశలో సరైన పోషక యాజమాన్యం, వేర్ల అభివృద్ధికి అనుకూలమైన పద్ధతులను పాటించాలని సూచించారు.
కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. మైకోహిల్ వినియోగంపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు.

# తెలుగు గంగ కాలువలో గండిపెట్టిన రైతులు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 19: ఎల్లినో



ప్రభావం కారణంగా ఖరీఫ్ సీజన్లో రైతులు తమ పంట పొలాలను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. రైతులు తమ పంట పొలాలను కాపాడుకునే ప్రయత్నంలో అడ్డ దారులు తొక్కుతున్నారు. తెలుగు గంగ ప్రధాన కాలువకు సంబంధించి తొమ్మిదో కిలోమీటర్ వద్ద కొందరు రైతులు రెండు రోజుల క్రితం ట్రాక్టర్ ఇంజన్ ద్వారా గన్ను ఏర్పాటు చేసి కాలువలో రంధ్రం చేశారు. గండి పడిన చోట యూటి ( అండర్ టన్నెల్ ) ఉండటంతో దాని ద్వారా నీరు మద్దిలేరు వాగు లో కలుస్తూ ఉంది. ఈ నీటితో మోటార్లు వేసుకొని రామాపురం గ్రామానికి చెందిన కొందరు రైతులు నీళ్లు పారించుకుంటున్నారు. వాస్తవానికి గత రెండు నెలలుగా తెలుగు గంగ కాలువలో నీటి ప్రవాహం నిలిచిపోయింది. తెలుగు గంగ మెయిన్





గేటు వద్ద లైనింగ్ పనులు జరుగుతూ ఉండటంతో లీకేజీ వాటర్ ను మట్టితో కప్పివేశారు. నారాయణపురం, వెలుగోడు మండలం మోత్కూరు గ్రామానికి చెందిన రైతులు కొందరు రెండు రోజుల క్రితం తెలుగు గంగ అధికారులను కలిశారు. పశువులకు, రజకులకు సైతం నీటి వసతి లేక అల్లాడిపోతున్నారని గంగ అధికారులతో మొరపెట్టుకున్నారు. దీనితో ప్రధాన గేట్లో వేసిన మట్టిని నీటి అవసరాల కోసం కొంతమేరకు తొలగించారు. కాలువలో నీళ్లు వస్తున్నాయని విషయం తెలుసుకున్న రామాపురం గ్రామానికి చెందిన రైతులు కొందరు తెలుగు గంగ కాలువలో రంధ్రం చేశారు. ఈ సంఘటన రెండు రోజుల క్రితం జరిగింది. యూటీ ద్వారా నీళ్లు తక్కువగా వస్తున్నాయని తెలుసుకున్న రైతులు మరోసారి రంధ్రం వేసేందుకు ప్రయత్నాలు చేశారని తెలుస్తోంది. ఈ విషయం పోలీసు దృష్టికి వెళ్లడంతో రైతులను సుతి మెత్తగా మందలించినట్లు తెలుస్తోంది. కాల్వలో రంధ్రం వేశారన్న విషయం తెలుసుకున్న తెలుగు గంగ అసిస్టెంట్ ఇంజనీరు శివనాయక్, పోలీస్ స్టేషన్కు వచ్చి ఎస్ఐతో ఈ విషయంపై చర్చించారు. రామాపురం గ్రామానికి చెందిన కొందరు రైతులను పోలీస్ స్టేషన్కు పిలిపించి విచారించినట్లుగా తెలుస్తోంది. స్టేషన్ వద్దే గంగాధికారులతో రైతులు వాగ్వివాదానికి దిగినట్లుగా తెలుస్తోంది. కాలువలో రంధ్రం పడిన చోట గంగ అధికారులు రింగుబండ్ వేసే ప్రయత్నాలు చేస్తున్నారు. రైతులు మరోసారి గండి పెడితే తరువాత తీసుకోవాల్సిన చర్యలపై ఆలోచిస్తున్నారు. రాత్రిపూట గంగ కాల్వ వెంట నిఘా పెంచాలంటే సాధ్యం కానీ పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. అదీ కాక ఈ ప్రాంతంలో పులుల సంచారం ఉండటంతో గంగ కాలువల వద్ద నిఘా ఉంచేందుకు అధికారులు జంకే పరిస్థితి నెలకొంటూ ఉంది. కాల్వకు గండిపెట్టిన పలువురు రైతులపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. పరిస్థితి సమస్యాత్మకం కాకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

---

# జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డిని డి ఈ ఓ గా తప్పించండి.

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్ధన రెడ్డి కర్నూలు డైట్ కళాశాఖలో(ఎఫ్ ఏ సి) ప్రిన్సిపాల్ ఉంటూ, నంద్యాల జిల్లా డి ఈ ఓ గా కూడా( ఎఫ్ ఏ సి) బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈయన బాధ్యతలు తీసుకొన్న తరువాత జిల్లా కలెక్టర్ కి అనిగి మణిగి ఉంటూ , ప్రవేటు-కార్పొరేట్ శక్తులను తన వెంటవేడుకొని తిరుగుతూ పర్యవేక్షణను గాలికి వదలి జల్సాలు చేసుకొంటూ స్టేటస్ లో ఫొటోలో అప్లోడ్ చేస్తూ కాలం గడుపుచున్నారు.ఎంఇఒ ఉపాధ్యాయుల నియామకంలోను, సైన్స్ ఫేర్,తెలుగు మహా సభలు,ఆందుదాం ఆంధ్ర,దూర విద్యా విధానలోను అందినకాటికి దోచుకొంటు ఎవరైనా టిడిపి వారు ప్రశ్నిస్తే తాను టిడిపి వాడినే,ఎవరైనా వైసిపి వారు ప్రశ్నిస్తే తాను వైసిపి వాడినే అంటూ ఏ ఎండకు ఆగొడుగు పట్టడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. డీఈఓ జనార్ధన రెడ్డి ఘనా కార్యాలను గురించి గత మూడు రోజుల్లోగా ప్రముఖ దిన పత్రికలో వరుస కథనాలను సుమోటోగా స్వీకరించి తగు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ నంద్యాల జిల్లా సమితి కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు .ఎందుకంటే ఈయన కూడా పత్రికలలో వచ్చిన వార్తలను ఆధారంగా చేసుకొని ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ తిరిగి మూడవ కంటికి తెలియకుండా డబ్బులు తీసుకొని సస్పెన్షన్ లను తొలగిస్తున్నట్లు అందరికి తెలుసు. ఇలాంటి అవినీతి అధికారి పై విచారణ నిర్వహిచి సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేసారు.

# పచ్చని చెట్లని నరికేసిన వారిని అధికారులు కఠినంగా శిక్షించాలి.


పల్లె వెలుగు నంద్యాల రూరల్.దీబగుంట్ల -




బాబానగర్ రహదారిలో ఉన్న పచ్చని చెట్లను నరికేసిన వారిని కఠినంగా శిక్షించాలని సూర్య సేన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టేక్కె మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దేరంగుల చంద్రశేఖర్ మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి అని తెలిసి కూడా పాఠశాల యాజమాన్యం రహదారి వెంబడి ఉన్న చెట్ల వలన తమ పాఠశాల ప్రాంగణం కనబడడం లేదని అమానుషంగా 462 చెట్లను నరికి వేయడం చాలా దారుణం అన్నారు. ఇంతకుముందు కూడా ఇలాగే శ్రీనివాస్ సెంటర్లో ప్రతాప్ థియేటర్ పక్కన ఉన్న పాలకొమ్మ చెట్టు అనే వృక్షాన్ని ఆక్రమణదారులు తొలగించేశారు. వీళ్లు ఇంత బరితెగించడానికి రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని ఇంతటి దారుణాలకు ఒడి కడుతున్నారు. కావున ప్రజలు ఇకనైనా మేల్కొని ఇలాంటి వాళ్ళని ప్రశ్నించడమే కాకుండా గట్టిగా బుద్ధి చెప్పాలి. అలాగే నంద్యాల పట్టణంలో ఎక్కడ చూసినా అనుమతులు లేకుండా కొందరు స్వార్థపరులు చెట్లను నరికిస్తున్నారు. కావున దోషులను కఠినంగా శిక్షించేంతవరకు తమ నిరసన కార్యక్రమం రోజు కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రదీప్ రెడ్డి, జీనత్ ట్రస్ట్ చైర్మన్ జెక్కి బాయ్, సంజీవ, ఉదీప్, మధు, సాహెబ్, నాగేశ్వరరావు, స్వామి తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల నియోజకవర్గంలోని పలు శుభకార్యములలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు శుభ





కార్యక్రమాలలో నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్ప రవిచంద్రకిషోర్ రెడ్డి పాల్గొని వధువు వరుడులను ఆశీర్వదించారు. అలాగే యాలూరు గ్రామంలో మ్యాజిక్ చాయ్ కేఫ్ ప్రారంభించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కాసేపు గడిపారు.. ఈ కార్యక్రమాలలో వైసిపి నాయకులు రాష్ట్ర సీఈసీ నెంబర్ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, ప్రహ్లాద రెడ్డి, డోన్ నియోజకవర్గ పరిశీలకుడు దేశం సుధాకర్ రెడ్డి, శిల్ప భువనేశ్వర్ రెడ్డి , పీ పీ రాజశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు...

# ఫార్మర్ ఐడి చేసుకోవాలి..

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 19 బండి



ఆత్మకూరు మండల పరిధిలోని అయ్యవారి కోడూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ బుధవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. సాళ్ల వరి సాగు చేసిన రైతు దస్తగిరి పొలాన్ని సందర్శించి, ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో పంటను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. అదేవిధంగా ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని, విత్తనం విత్తుతున్న సమయంలో విత్తన శుద్ధి చేసుకోవాలని వాటి విధానం, దాని ప్రాధాన్యతను వివరించారు. నాణ్యమైన విత్తనంతో పాటు సరైన విత్తన శుద్ధి చేయడం ద్వారా పంటలో తెగుళ్లను నియంత్రించి మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.

**ఫార్మర్ ఐడి కచ్చితంగా చేసుకోవాలి**

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి కొరకు వ్యవసాయ భూమి కలిగిన రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వారితో పాటు కౌలు రైతులు కూడా ఫార్మర్ ఐడి పొందాలని ఏఓ తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొరకు సంబంధిత రైతు సేవ కేంద్రంలో సిబ్బందిని సంప్రదించాలని వారు తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు నీటి వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఏఓ సూచించారు. సాళ్లు మార్చి సాళ్లలో తడులు ఇవ్వడం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మయ్య, రియాజ్ గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాసరెడ్డి రైతులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.

**వాసు, మురళి లకు లయన్స్ క్లబ్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కారాలు.**
**చరిత్రను భవిష్యత్తు తరాలకు నిక్షిప్తం చేసే కళ ఫోటోగ్రఫీ: డాక్టర్ రవి కృష్ణ.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నంది కేబుల్ లో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న వాసు, ఈనాడు దినపత్రిక నంద్యాల ఫోటోగ్రాఫర్ మురళి లకు లయన్స్ క్లబ్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ అంతర్జాతీయ సంస్థ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జరుగుతున్న చరిత్రను భవిష్యత్తు తరాలకు నిక్షిప్తం చేసి కళ్ళ ముందు నిలిపే గొప్ప కళ ఫోటోగ్రఫీ అన్నారు. వాసు నంది కేబుల్ లో న్యూస్ ఎడిటర్ గా, ఫోటోగ్రాఫర్ గా, మురళి సుదీర్ఘకాలంగా ఫోటోగ్రాఫర్ గా, ప్రస్తుతం ఈనాడు దినపత్రిక నంద్యాల ఫోటోగ్రాఫర్ గా పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలు చేశారని కొనియాడారు. నంద్యాలలో ఉన్న ఫోటోగ్రాఫర్లు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్,జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు, నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్ సభ్యులు ఎం.పి.వి.రమణయ్య,తోట శ్రీనివాసులు,శివరాం రెడ్డి,రామయ్య, ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా సత్కారం.



పల్లె వెలుగు కడప. ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష నివాస కార్యాలయంలో సాక్షి ఫోటోగ్రాఫర్ రమేష్ ని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా అంజాద్ భాష మాట్లాడుతూ.. ఒక క్షణాన్ని కెమెరాలో బంధించి, దానిని చిరస్థాయిగా నిలిపే గొప్ప కళ ఫోటోగ్రఫీ అని అన్నారు. సమాజంలో జరిగే ప్రతి ముఖ్యమైన సంఘటనను ప్రజలకు చేరవేయడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

వార్తా రంగంలో ప్రతికూల పరిస్థితులను సైతం ఎదుర్కొంటూ అంకితభావంతో పనిచేస్తున్న ఫోటోగ్రాఫర్ల సేవలు అభినందనీయమని అన్నారు. వారి కృషికి తగిన గుర్తింపు, గౌరవం లభించాలని ఆకాంక్షించారు.

ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా సాక్షి ఫోటోగ్రాఫర్ రమేష్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో మాజీ మేయర్ పాక సురేష్, మాజీ కార్పొరేటర్లు మొహమ్మద్ షఫీ, బసవరాజు, రామకృష్ణారెడ్డి, లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పిపి వెంకటసుబ్బమ్మ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెండే రవిచంద్రరావు డివిజన్ ఇన్చార్జీలు రామచంద్రయ్య, మేధావుల నగర విభాగం అధ్యక్షుడు డాక్టర్ అజ్గర్ అలీ, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# యువతకు ఏం చేశారు

## రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి

**-ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎవరు అడ్డంకి -రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి**




ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 19 పల్లె వెలుగు ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎవరు అడ్డంకి అని రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి ప్రశ్నించారు. పట్టణంలోని స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాదులో ఆస్క్ అఖిల పేరిట ఈనెల 23న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ యువతతో సమావేశం నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. యువతకు ఏమి చేశారని ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల ఊసే లేదన్నారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి ఏమైందని అడిగారు. ఆళ్లగడ్డ అభివృద్ధిపై యువతతో ముఖాముఖి వేదిక ఎక్కడ ఏర్పాటు చేయాలో అవగాహన కలిగి ఉండాలన్నారు. కమిషన్ లేని ఆళ్లగడ్డ ఎప్పుడు ఉంటుందో అప్పుడు ఆళ్లగడ్డ బాగుపడుతుందన్నారు. నేటి వరకు శిల్పులకు అవసరమైన రాయి కోసం ఎక్కడ కూడా క్వారిని ఏర్పాటు చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అన్ని విధాల మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డలో ఇంటి నిర్మాణం చేపట్టాలన్న భయపడే పరిస్థితి నెలకొందన్నారు. ట్రాక్టర్ ఇసుక ధర రూ.7,500కు చేరిందన్నారు. గత వైకాపా హయాంలో కేవలం రూ.3,500 నుంచి 4 వేలకు అందుబాటులో ఉండేదని గుర్తు చేశారు. నేడు పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసు అన్నారు. అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అందరిని ఆహ్వానించడం హాస్యాస్పదం అన్నారు. స్థానిక సమస్యల వల్ల కోళ్ల ఫారాలు ఏర్పాటు చేయడానికి ఆసక్తి ఉన్న పలువురు ముందుకు రావడం లేదన్నారు. గిట్టుబాటు ధరలు లేక రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు.

## అహోబిలంలో స్వాతి నక్షత్రం

# సందర్భంగా సుదర్శన హోమం

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 19 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన









అహోబిలంలో బుధవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. ఎగువ దిగువ అహోబిలం క్షేత్రాలలో పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగువ అహోబిలంలో ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో సుదర్శన హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి,భూదేవి అమ్మవార్లకు అభిషేకం విశేష పూజలు నిర్వహించి స్వర్ణ దివ్య ఆభరణాలతో అలంకరించారు. పూజలలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బాధ్యతారాహిత్యంతో అభాసుపాలైన విచారణ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 19:



బండి ఆత్మకూరు ఎంపీడీవో గాయత్రి బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడంతో విచారణ కాస్త అభాసు పాలయింది. దీంతో విచారణకు వచ్చిన బాధితులు విచార వదనంతో వెను తిరగాల్సి వచ్చింది. మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో ముస్లింల స్మశాన స్థలానికి సంబంధించి కొద్ది నెలల క్రితమే అధికారులకు పరిష్కార వేదికలో ఫిర్యాదు అందింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఓ డివిజన్ స్థాయి అధికారి వస్తున్నారని, ఇందుకు సిద్ధమై ఉండాలని ఏ కోడూరు మైనారిటీలను ఎంపీడీవో ఉప్పందించారు. ఈ సమాచారంతో మైనార్టీ సోదరులు మహిళలు ఏ కోడూరులో పెద్ద ఎత్తున గుమి గూడారు. అయితే బుధవారం



బండి ఆత్మకూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఆత్మకూరు డిఎల్డిఓ, అన్వరా బేగం తాను ఏ కోడూరు గ్రామానికి విచారణ నిమిత్తమై రావడంలేదని ఇందుకు సంబంధించి జిల్లా ఉన్నతాధికారుల నుండి ఎలాంటి ఆదేశాలు తనకు రాలేదని పేర్కొన్నారు. మరి ఇలాంటి పరిస్థితులలో ఏ కోడూరు మైనార్టీ ప్రజలను ఎంపీడీవో గాయత్రి డివిజన్ స్థాయి అధికారి విచారణకు వస్తున్నట్లుగా ఎందుకు తమకు సమాచారం అందించారని ప్రశ్నిస్తున్నారు. ఏదో జరుగుతుందని ఊహించుకొని విచారణ పేరుతో ప్రజలను ఒకే చోటికి రప్పించడంలో మండల స్థాయి అధికారైన ఎంపీడీవో ప్రవర్తనపై ప్రజలు చర్చించుకుంటున్నారు. డివిజన్ స్థాయి అధికారి వస్తున్నారని, తమకు ఎంపీడీవో సమాచారం అందించిన కారణంగానే తామందరము ఇక్కడికి రావాల్సి వచ్చిందని ముస్లింలు పేర్కొంటున్నారు. ఏ కోడూరు వద్ద ప్రజలు పెద్ద ఎత్తున తిష్ట వేయడంతో, గ్రామంలో ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం జిల్లా పోలీసు అధికారుల దృష్టికి వెళ్లడంతో, పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ జగన్మోహన్ పోలీస్ సిబ్బందితో గ్రామానికి చేరుకున్నారు. ఈ విషయంపై ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, గ్రామంలో అధికారులు పర్యటించరాదని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ బండి ఆత్మకూర్ తహసిల్దారు పద్మావతమ్మకు చరవాణి ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై ఎలాంటి విచారణ చేపట్టకుండా వెను తిరగాలని తాసిల్దార్ పద్మావతమ్మ అక్కడికి వెళ్లిన సిబ్బందిని ఆదేశించారు. సంఘటనతో సంబంధంలేని విషయంలో ఎంపీడీవో గాయత్రి తల దూర్చిన వ్యవహారంపై ఉన్న తాధికారులు చర్యలు తీసుకోవాలని మైనార్టీలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహారాజుల సేవా స్ఫూర్తి తో పాలిటెక్నిక్ విద్యార్థులకు
# ఉచిత భోజనం కార్యక్రమం

పిఠాపురం, ఆగస్ట్19(పల్లెవెలుగు దినపత్రిక) పిఠాపురం మహారాజుల దాతృత్వ స్ఫూర్తితో, ఉప



ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణం గా 'ఆకలి లేని పిఠాపురం'నిర్మాణమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పిఠాపురం శ్రీ సంస్థాన సత్రం ఆధ్వర్యంలో, దేవాదాయ శాఖ సహకారంతో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఉచిత భోజన సదుపాయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షుడు తుమ్మల రామస్వామి బాబు, పిఠాపురం రాజవంశీయులు రాజారావు వెంకట మహిపతి రామరత్నరావు బహుదూర్, ఓదూరి కిషోర్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిఠాపురం మహారాజు విద్య, వైద్య, అన్నదాన రంగాలలో చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పేద విద్యార్థులు, ప్రజలకు అండగా నిలవడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బుర్ర అని బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, ప్రిన్సిపల్ కొంపల్లి మాణిక్యాలరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయం సిబ్బందిని కలిసిన ప్రజా సంకల్ప వేదిక ఆర్టి.ఐ.టీం

అల్లూరి జిల్లా, ఆగస్ట్19(పల్లెవెలుగు దినపత్రిక) ప్రతినిధి పాంగి దావీదు: అల్లూరి సీతారామరాజు



జిల్లా గడుతురు పంచాయతీ. పరిధిలో ఉన్న. సచివాలయం సిబ్బందిని. ప్రజా సంకల్ప వేదిక ఆర్టీఐ టీం వివరణ అడిగి పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామ ప్రజలు అనేక సమస్యలు మీదుగా వస్తారని. ఆ గ్రామ ప్రజలందరికీ. సక్రమంగా సమస్యని పరిష్కారం చేయాలని. సచివాలయం సెక్రటరీని కోరగా. మేము ప్రతి గ్రామాల నుండి వస్తున్న అనేకమంది ప్రజలకు. వాళ్లు మాట్లాడేది మాకు అర్థం కాకపోయినా. రెండు మూడు సార్లు అడిగి మరీ పనులు చేసి పెడుతున్నామని. ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ టీం కి తెలియపరి చారు. ఈ క్రమంలో ప్రజా సంకల్ప వేదిక సభ్యులు. ఎం.భాస్కరరావు. గెమ్మెలి .నాగేశ్వరావు.జి. రాంబాబు. కొర్ర చిట్టిబాబు.తదితర సభ్యుల పాల్గొన్నారు

## ఇంటింటికీ తెలుగుదేశం ప్రభుత్వ పథకాలను వివరించిన మెట్ట పద్మావతి

శ్రీకాకుళం జిల్లా/నందిగాం, ఆగస్ట్ 19(పల్లెవెలుగు దినపత్రిక):నందిగాం మండలం, బోరుభద్ర పంచాయతీ పరిధిలోని కంచూరు కామాదేనువు గ్రామంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం



ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు, స్థానిక నాయకురాలు మెట్ట పద్మావతి ఆధ్వర్యంలో నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మెట్ట పద్మావతి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్తులకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ వంతమైన నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, సుభిక్షంగా వర్ధిల్లుతుందని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కంచరాన సాయికుమార్, చింతల రమేష్, మల్ల బాలకృష్ణలతో పాటు పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

కాత్రేనికోన, ఆగస్టు19(పల్లెవెలుగు దినపత్రిక)కాత్రేనికోన మండలం పల్లంకుర్రులో ఫోటో గ్రాఫర్స్



అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ జాకాస్ మండే డాగురె చిత్రపటానికి అసోసియేషన్ తరపున మండల ఫోటోగ్రఫీ అధ్యక్షులు కోలాటి సత్యం మరియు కాశి మూర్తిలు పూలమాలంకరణ చేశారు. లూయిస్ జాకాస్ మండే డాగురె ఫోటోగ్రఫీ కి విశేష సేవలు అందించిన పితామహుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ డియువి రమణ, రచ్చ కాసులు, సంసాని అర్జున్, ఎం.రామారావు, రఘ రామ్, రమేషు, రాంబాబు, రాజ్, వినోద్, ఓంకార్ తదితర పటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే టీడీపీ నాయకుల లక్ష్యం

కుప్పం, ఆగస్ట్ 19(పల్లెవెలుగు దినపత్రిక) కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని క్లస్టర్--10, ప్యాలస్





రోడ్ 170వ బూత్‌లో 'ఇంటింటి తెలుగుదేశం' కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. యూనిట్ ఇంచార్జ్ వేణుగోపాల్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వివరించి అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలనుతెలుసుకుంటూ, ప్రభుత్వ కార్యక్రమాలను నేరుగా లబ్ధిదారులకు చేరువ చేయడంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ వేణుగోపాల్, 170 బూత్ ఇంచార్జ్ జాలు, బూత్ ఇంచార్జ్ కే. లోకేష్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు నాయుడు, మున్సిపల్ కార్యదర్శి బి. దేవ, వీకేఎం రాజ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ముద్దా యి అరెస్టు కత్తి స్వాధీనం.



పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వారి ఆదేశాల మేరకు, కర్నూలు డీఎస్పీ ఖ.ఎ. రాఘవేంద్ర ఆధ్వర్యంలో హత్యాయత్నం కేసులో ముద్దాయి ఫయాజ్ బాష ఏ ఫయాజ్ (29 సం.), తండ్రి: అమీన్ బాష, ఇంటి నెం. 36-46-110, చిత్తారి వీధి, కర్నూలు టౌన్‌ను అరెస్టు చేశారు. కర్నూలు 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్తారి వీధిలో ఫిర్యాదుదారుడి ఇంటి వద్ద 17.08.2026 అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ఫయాజ్ బాష, షేక్ షఫీపై చంపాలనే ఉద్దేశంతో కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో షేక్ షఫీ తలకు బలమైన రక్తగాయం, చేతికి రక్తగా యాలు అయ్యాయి. షేక్ ముంతాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.83/2026 ఖ/o 109(1), 79, 351(2) దీచీూ కింద 17.08.2026న కేసు నమోదు చేశారు. ముద్దాయి కోసం కర్నూలు 1 టౌన్ సీఐ జి. మారుతి శంకర్, ఎస్ఐ పి. మహ మ్మద్ అలీ ఖాన్ మరియు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. రాబడిన సమాచారం మేరకు 18.08.2026 సాయం త్రం 6 గంటల సమయంలో కర్నూలు టౌన్ పరిధిలోని కల్లూరు దర్వాజా హంద్రీ బ్రిడ్జి వద్ద ముద్దాయి ఫయాజ్ బాష ఏ ఫయాజ్‌ను అరెస్టు చేసి, అతని వద్ద నేరానికి ఉపయో గించిన ఒక కత్తిని స్వాధీనం చేసుకు న్నారు. కేసును సత్వరం ఛేదించిన కర్నూలు డీఎస్పీ ఖ.ఎ. రాఘవేంద్ర, కర్నూలు 1 టౌన్ సీఐ జి. మారుతి శంకర్, ఎస్ఐ పి. మహమ్మద్ అలీ ఖాన్ మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.

# ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**సానుకూలంగా స్పందించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్**



ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 19 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలో ఉన్న వైపిపిఎం పాఠశాల, జూనియర్ , ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ను మోడల్ ప్రాజెక్టుగా తీసుకొని మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యార్థుల నుంచి మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే అఖిల ప్రియ మంత్రి లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొని ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1000 మంది కి పైగా విద్యార్థులు చదువుతున్న ఈ కళాశాల ప్రాంగణంలో గత ప్రభుత్వంలో విద్యార్థులకు సరైన తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని కూడా డిగ్రీ కాలేజీ అక్కడే మంజూరు చేయించి అక్కడే విద్యార్థులను బోధన చేయించడం జరిగిందన్నారు. తరగతి గదుల కొరత, టాయిలెట్ , ల్యాబ్ లు, నీటి సమస్య ఉందన్నారు. గతంలో కాంపౌండ్ కూడా ఉండేదని గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఆ స్కూల్లో మీటింగ్ పెట్టడంతో సెక్యూరిటీ కి సంబంధించిన వాహనాలు లోపలికి వచ్చేందుకు ఇబ్బందులు అని చెప్పి కాంపౌండ్ వాల్ కూల్చివేశారన్నారు. సమావేశశీ అనంతరం కాంపౌండ్ వాల్ మంజూరు కూడా చేయిశీచలేకపోయారని ఆమె సభ దృష్టికి తీసుకొని వచ్చారు. అదేవిధంగా కంప్యూటర్లు, ప్రొజెక్టర్లు, బెంచులు, చైర్లు, కిట్లు, స్మార్ట్ బోర్డులు, టేబుల్స్ కూడా అవసరం ఉందని ప్రిన్సిపల్ తెలియజేయడం జరిగిందన్నారు. డిగ్రీ కళాశాల నిర్మాణం కోసం తహసిల్దార్ 2.5 ఎకరాల ప్రభుత్వ స్థలశీ ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. డిగ్రీ కళాశాలలో టీచింగ్ 9, నాన్ టీచింగ్ 3 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. గత రెండు సంవత్సరాలుగా "ఆస్క్ అఖిల" అనే కార్యక్రమం ద్వారా యువతతో ఇంట్రాక్ట్ అవుతున్నామన్నారు. ఉద్యోగ అవకాశాలు ఈ ప్రాంతానికి కొన్ని కంపెనీలు తీసుకొని వచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తమ దృష్టికి విద్యార్థులు తీసుకొని వచ్చారన్నారు. ఇప్పటికే తాము 823 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈరోజు గ్యాలరీలో కూర్చొని మేం మాట్లాడింది, లోకేష్ అన్న మాట్లాడింది చూస్తున్నారని సభ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వేసిన ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇస్తూ రాష్ట్రంలో 37 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు సొంత భవనాలు కల్పించే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. ఆళ్లగడ్డ డిగ్రీ కాలేజీకి నూతన భవనాన్ని నిర్మిస్తామన్నారు. ప్రతి కళాశాలకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు 15 కోట్లు ఖర్చు అవుతుందని దశల వారిగా నిధులు సమకూరుస్తున్నామని పేర్కొన్నారు. ఆళ్లగడ్డలో కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని సాస్కి స్కీమ్ కింద పూర్తి చేస్తామని అవసరమైన టీచింగ్ , నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కళాశాలకు కావలసిన ల్యాబ్స్ కంప్యూటర్లను జూ4 విధానంలో సమకూర్చుకోవాలని ఎమ్మెల్యేకు సూచించారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు బాధ్యతలు చేపట్టిన వర్ల రామయ్య కు శాలువాతో
# సత్కరించి గజమాలవేసి శుభాకాంక్షలు తెలిపిన

**- పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ బుద్ధ వెంకన్న**



విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 19 పల్లె వెలుగు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బుద్ధా వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతు 1982 విజయవాడలో నేను పోలీస్ ఆఫీసర్గా పని చేశాను.

టిడిపిలో ఎంతమంది బీసీ నాయకులు అధికారాన్ని చేపట్టారు.. బుద్ధ వెంకన్న నాయకత్వంలో ఈ నియోజకవర్గం సుభిక్షంగా ఉంటుంది.. నేను రావాలని ఎప్పుడూ కోరుకోలేదు..అనుకొని పరిస్థితుల్లో నాకు రాజ్యసభ దక్కలేదు..దళిత వర్గానికి చెందిన నాయకుడిగా నాకు ఎమ్మెల్సీ ఇవ్వడం జరిగింది.. అలాగే వెనుకబడిన వడ్డెర వర్గానికి చెందిన ఒక మహిళను ఎమ్మెల్సీగా చేయడం అది ఒక చంద్రబాబు నాయుడుకె సాధ్యం.. అన్నారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పశ్చిమ నియోజకవర్గం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలనే లక్ష్యంతో తీసుకున్న ఈ నిర్ణయం సామాజిక న్యాయానికి మరింత బలం చేకూరుస్తుందని అన్నారు.

చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు బీసీల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తూ, వారికి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అవకాశాలు కల్పిస్తున్నారని బుద్ధా వెంకన్న పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా డివిజన్ స్థాయి నుంచి నాయకత్వాన్ని ప్రోత్సహించే గొప్ప అవకాశం లభించిందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి డివిజన్‌లో పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని బుద్ధా వెంకన్న కోరారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, పార్టీ పట్ల ప్రజల్లో మరింత విశ్వాసం పెంచేలా కృషి చేయాలని సూచించారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటో కి పాలభిషేకం చేసి, పశ్చిమ నియోజకవర్గం తరఫున మరోసారి ధన్యవాదాలు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత పెంచేందుకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని బుద్ధా వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వర్ల రామయ్య , నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్ గారు, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్ , ఎండి ఫతావుల్ల, ఎస్.కె కొట్టేటి హనుమంత రావు, కామ దేవరాజు, మరియు డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చీర్యాల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో అలాట్‌మెంట్ లెటర్ల కలకలం

## --పేదల ఇళ్లపై అధికారుల నిర్లక్ష్యం ఎందుకు? మూడు నెలలుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ లబ్ధిదారుల ప్రదక్షిణలు.. 'రేపు.. మాపు' అంటూ కాలయాపన?

పల్లె వెలుగు దినపత్రిక. కీసర: చీర్యాల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల అలాట్‌మెంట్ లెటర్ల వ్యవహారం కలకలం రేపుతోంది. ప్రభుత్వం తమకు ఇళ్లు కేటాయించినా.. వాటికి సంబంధించిన అలాట్‌మెంట్ లెటర్ల కోసం గత మూడు నెలలుగా కీసర తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను సంప్రదించిన ప్రతిసారీ 'రేపు చేస్తాం.. మాపు చేస్తాం' అంటూ గడువు పొడిగిస్తున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. పేదలకు ప్రభుత్వం ఇళ్లు కేటాయించిన తర్వాత కూడా వాటి పత్రాల కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన అశోక్‌కుమార్ సంతకాలతో ప్రక్రియ కొనసాగిందని, ఇప్పటికే మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా పట్టాలు అందుకున్నామని లబ్ధిదారులు చెబుతున్నారు. అలాంటప్పుడు ఇప్పుడు అలాట్‌మెంట్ లెటర్ల జారీ విషయంలో ఎందుకు జాప్యం జరుగుతోందని ప్రశ్నిస్తున్నారు.






### ఫైల్ ఎక్కడ ఆగింది?

ఒక ఆర్డీఓ సంతకం కోసం ఇంతకాలం లబ్ధిదారులను కార్యాలయాల చుట్టూ తిప్పడం ఎందుకని వారు నిలదీస్తున్నారు. అలాట్‌మెంట్ లెటర్లకు సంబంధించిన ఫైల్ ప్రస్తుతం ఎక్కడ ఉంది? ఎవరి వద్ద పెండింగ్‌లో ఉంది? గతంలో పూర్తయిన ప్రక్రియకు ఇప్పుడు అభ్యంతరాలు ఎందుకు? అనే ప్రశ్నలు లబ్ధిదారుల నుంచి వెల్లువెత్తుతున్నాయి.

### పేదల ఇళ్లపై ఎందుకు ఈ నిర్లక్ష్యం?

పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మిస్తే.. వాటి పత్రాల కోసం లబ్ధిదారులు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోంది. సమస్య చిన్నదైనా.. పేద కుటుంబాలకు మాత్రం ఇది అత్యంత కీలకమైన అంశమని లబ్ధిదారులు చెబుతున్నారు.

### ఉన్నతాధికారులు స్పందించాలి

చీర్యాల డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలని వారు కోరుతున్నారు. మూడు నెలలుగా ఫైల్ ఎందుకు పెండింగ్‌లో ఉంది? బాధ్యులు ఎవరు? అలాట్‌మెంట్ లెటర్ల జారీకి అడ్డంకి ఏమిటి? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. లబ్ధిదారులను ఇకనైనా కార్యాలయాల చుట్టూ తిప్పకుండా తక్షణమే అలాట్‌మెంట్ లెటర్లు అందించాలని వారు కోరుతున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకునేలా ఒత్తిడి పెంచుతామని లబ్ధిదారులు హెచ్చరిస్తున్నారు.

# వైద్యం.. ప్రభుత్వ చోద్యం...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల సనత్ నగర్ టిమ్స్‌ను ఘనంగా ప్రారంభించారు. విద్య, వైద్య రంగాలే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యతారంగాలని ఆయన నొక్కి చెప్పారు. వాటికి ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తామంటూ ప్రకటించారు. ఇది నిజంగా హర్షించదగ్గ విషయమే. అయితే ఇప్పటిదాకా ఈ రంగాలను ప్రభుత్వాలు చూసిన తీరు, బడ్జెట్ కేటాయింపులు, ఖర్చును పరిశీలిస్తే... మాటలు ఘనం.. చేతలు శూన్యమని చెప్పకతప్పదు. ఆరోగ్య శ్రీ లాంటి పథకాలను ప్రభుత్వం ప్రవేశ పెట్టినా అవి పేదోడికి పూర్తిస్థాయిలో ఆరోగ్య భద్రత, భరోసానివ్వలేకపోతున్నాయి. గ్రామస్థాయి నుంచి హైదరాబాద్ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా కేంద్ర ఆస్పత్రులు, వైద్య కళాశాలల్లో డాక్టర్లు, సిబ్బంది లేమి, మౌలిక వసతులు, మందుల లేమి వెక్కిరిస్తున్నాయి. దీంతో అనివార్యంగా పేదలు... తమకున్న ఆస్తిపాస్తులనమ్మి ప్రయివేటు, కార్పొరేట్ వైపు పరుగులు తీయాల్సిన దుస్థితి.

ఇటీవల నల్లగొండ జిల్లా చండూరుకు చెందిన ఓ వ్యక్తికి రోడ్డు ప్రమా దానికి గురయ్యాడు. లారీ డ్రైవర్‌గా జీవిస్తున్న అతడు ఆ ప్రమాదంలో తీవ్ర గాయాలపాల య్యాడు. జిల్లా కేంద్రంలో సరైన వైద్యమందక పోవటంతో అత్యవసర వైద్య సేవల నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఆ ప్రమాదానికి, దాని వైద్యానికి ఆరోగ్య శ్రీ వర్తించదు పొమ్మనటంలో అయిన కాడికి వడ్డీకి అప్పులు తెచ్చి రూ.3 లక్షల వరకు ఖర్చు చేయాల్సి వచ్చింది. పోనీ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్)కి దరఖాస్తు చేసుకుందామా? అంటే అది ఉన్నతా ధికారుల దయ.. మన ప్రాప్తం అన్నట్టుగా తయారైంది. రూ. లక్ష ఖర్చయితే, రూ.40 వేలే ఇస్తామనే నిబంధనలు పేదల పాలిట శాపంగా మారాయి. దీంతో మిగతా అప్పును తీర్చేందుకు రోగులు, బాధితులు నానా అగచాట్లు పడాల్సిన పరిస్థితి.

మరోవైపు ఆదివాసీ, గిరిజన గూడేలు, తండాల్లో వర్షాకాలంలో రోగాలు ముసురుకోవటం పరిపాటి. కానీ ప్రభుత్వం, అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవటంతో అక్కడి ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.

భద్రాచలం ఏరియా ఆస్పత్రి... తెలంగాణతో పాటు ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్ర ప్రదేశ్‌లోని వేలాది మంది పేద రోగులకు సేవలందిస్తోంది. ఇక్కడికి వచ్చే వారిలో ఎనభై శాతానికి పైగా ఆదివాసీ రోగులే ఉంటారు. కానీ ఐటీడీఏ నుంచి నిధులు రాకపోవటంతో ఆస్పత్రి నిర్వహణ అధ్వాన్నంగా మారిందనేది స్థానిక ప్రజల ఆవేదన. 62 మంది వైద్యులు ఉండాల్సిన చోట 22 మందే ఉండటం, ఆర్థోపెడిక్, చిన్న పిల్లల డాక్టర్లు, ఈఎన్‌టీ స్పెషలిస్టులు, జనరల్ సర్జన్ల కొరత ఈ ఆస్పత్రిని వేధిస్తున్నాయి. దీంతో ఆదివాసీ ప్రాంతాలకు కీలకమైన ఈ దవాఖానా నుంచి అడవి బిడ్డలకు సరైన వైద్యం అందటం లేదు. దీంతోపాటు వేలాది మంది రోగులకు సేవలందించే నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల సరిహద్దుల్లో ఉన్న యాచారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తీవ్ర నిర్లక్ష్యంతో కొట్టుమిట్టాడుతోంది. నూతన భవన నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరైనా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అనే చందంగానే ఉంది. మంచినీటి కొరత, డ్రైనేజీ లేకవటం తదితర మౌలిక సదుపాయాలు రోగులను వెక్కిరిస్తున్నాయి. కిటికీలు, తలుపులు లేకపోవటంతో రోగులు వానకు, చలికి గజగజ వణికిపోతు న్నారు. ఈ రెండు ఉదాహరణలు మచ్చుకు మాత్రమే. ఇలాంటివి రాష్ట్రంలో అనేకం.

ఇవి ప్రభుత్వ వైద్యం పట్ల పాలకుల ఉదాసీనతకు, నిర్లక్ష్యానికి ప్రత్యక్ష ఉదాహరణలు. ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాలు అమల్లోకి వచ్చిన తర్వాత పేదలకు అందించే వివిధ సేవల బాధ్యతల నుంచి తప్పుకోవటం ప్రభుత్వాలకు రివాజుగా మారింది. నిధులు కేటాయించి చేతులు దులుపుకోవటం తప్ప వాటి నిర్వహణ బాధ్యత తమది కాదనే విధంగా పాలకులు వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటిదాకా ఇదే తంతు. అది కాంగ్రెస్ అయినా, టీడీపీ అయినా, బీఆర్ఎస్ అయినా ఇదే పోకడ. ఇక్కడే ఒక వాస్తవం మన కండ్ల ముందు కదలాడుతోంది. ఎంత కాదనుకున్నా ప్రభుత్వం అనేది పేదల ప్రయోజనం కోసం ఎంతోకొంత పని చేస్తుంది కాబట్టి... దాని నుంచి సేవలు పొందే హక్కు, అధికారం ప్రజలకు ఉంటాయి. కానీ ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలకు తమ తమ లాభాలే పరమావధి. కాబట్టి ఆరోగ్య బీమా,

ఆరోగ్య శ్రీలాంటివి ఎన్ని ఉన్నా... అవి ప్రభుత్వ వైద్యానికి సాటి రావు. హెల్త్ స్కీముల పేరిట బుకాయిం చకుండా వాటికి వెచ్చించే నిధులను ప్రభుత్వ దవాఖానాలపై ఖర్చు పెడితే ఒకటికి పదింతలు సేవలందించటం ఖాయం. హైదరాబాద్‌లోని ఉస్మానియా, గాంధీ, నిమ్స్, నిలోఫర్, వరంగల్ ఎంజీఎం లాంటి ఆస్పత్రులపై భారాన్ని తగ్గించాలంటే ముందు గ్రామీణ ప్రాంతాల్లోని వైద్య సేవలను బలోపేతం చేయాలి. ఆ తర్వాత ద్వితీయ శ్రేణి ఆస్పత్రులు, వైద్య కళాశాలలపై దృష్టి సారించాలి. అప్పుడే ఆరోగ్య తెలంగాణ సాధ్యం.

----------------------------------------

# ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం,

నందవరం పల్లె వెలుగు ఆగస్టు 19 నందవరం మండలం కనక వీడు గ్రామంలోబూత్ నం. 25,26,27,28 క్లస్టర్--1 ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు శాసనసభ్యులు డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్న 45 రోజుల "ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కనక వీడు గ్రామంలో ఇంటింటా పర్యటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య మండల పార్టీ అధ్యక్షులు కాశీం వలి సొసైటీ చైర్మన్ గోపాల అన్నగారు, జిల్లా కమిటీ సభ్యులు మద్దిలేటి పాల్గొని గ్రామంలోని ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలు, అవసరాలు మరియు అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.

### ప్రజలకు వివరించిన ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమాలు

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన వారికి సామాజిక భద్రత కల్పించే పెన్షన్ పథకం. తల్లికి వందనం విద్యార్థుల విద్యాభ్యాసానికి తల్లులకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం. దీపం--2 పథకం అర్హులైన కుటుంబాలకు ఉచిత ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల ద్వారా మహిళలకు, కుటుంబాలకు ఉపశమనం కల్పించే పథకం. అన్న క్యాంటీన్లు పేద మరియు సామాన్య ప్రజలకు అందుబాటు ధరలో భోజనం అందించే కార్యక్రమం. రైతుల సంక్షేమం రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం, వ్యవసాయ రంగ అభివృద్ధి, సాగుకు అవసరమైన మద్దతు కార్యక్రమాల గురించి వివరించారు. మహిళా సాధికారత మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలిచే వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండు సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను గ్రామస్తులకు వివరించారు. ప్రతి ఇంటికి ఇంటింటా తెలుగుదేశం"కరపత్రాలను అందజేస్తూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ వన్ ఇంచార్జ్ కురువ వీరేష్ యూనిట్









ఇంచార్జ్ డబ్బా ఈరన్న మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి మరియు బూత్ కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నమస్తే ఎమ్మిగనూరు -- ప్రజా సమస్యలపై పోరుబాట,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 19 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి చేపట్టిన "నమస్తే ఎమ్మిగనూరు -- ప్రజా సమస్యలపై పోరుబాట" కార్యక్రమంలో భాగంగా 12వ రోజు ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం గ్రామం 28వ వార్డులో కొనసాగింది. ఈ సందర్భంగా వెంకటాపురం మాజీ కౌన్సిలర్ బజారి వారి తనయుడు రాజు రాజీవ్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి, శాలువాలు, పూలమాలలతో సత్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాజీవ్ రెడ్డి గారు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన "సూపర్ సిక్స్" హామీల అమలు పరిస్థితిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

### మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కడ?

మహిళలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సాయం, మహిళల ప్రయాణ సౌకర్యం వంటి హామీలను కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో విస్తృతంగా ప్రచారం చేసిందని, అయితే వాటిలో అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని మహిళలు రాజీవ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.

నిరుద్యోగులు, విద్యార్థుల పరిస్థితి ఏమిటి? నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం మెగా డీఎస్సీ, ఉద్యోగాల భర్తీ, యువతకు ఉపాధి అవకాశాలు, నిరుద్యోగ భృతి వంటి హామీలు ఇచ్చారని, విద్యార్థులకు సంబంధించిన తల్లికి వందనం, విద్యా అవకాశాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాలపై కూడా ప్రభుత్వం ఇచ్చిన హామీలకు, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితికి పొంతన లేదని యువత, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

### పెన్షన్లపై పెన్షనర్ల ఆవేదన

అలాగే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర సామాజిక భద్రతా పింఛన్ లబ్ధిదారులు తమకు ఎదురవుతున్న సమస్యలను రాజీవ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. పెన్షన్ల విషయంలో గతంలో ఉన్న భరోసా, సకాలంలో అందే సంక్షేమ పథకాలపై ప్రజల్లో ఉన్న నమ్మకం ఇప్పుడు తగ్గిపోయిందని పలువురు పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరేవి. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేవి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినా, వాటి అమలులో మాత్రం నిరాశే మిగిలింది" అని వార్డు ప్రజలు రాజీవ్ రెడ్డి తో తమ బాధను పంచుకున్నారు.

రోడ్డు, డ్రైనేజీలతో వార్డు ప్రజల అవస్థలు

ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ







వార్డులో అనేక ప్రాంతాల్లో సరైన రోడ్లు లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలు తెలిపారు. వర్షాలు వచ్చిన సమయంలో ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని, అధికారులు సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాదువాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున పోరాడటమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ప్రజలకు గుర్తు చేస్తూ, కూటమి ప్రభుత్వం ఏం చెప్పింది.. ఏం చేసింది.. ఏం చేయలేకపోయిందో ప్రతి గడపకు వెళ్లి వివరిస్తాం. ప్రజల గొంతుకగా నిలబడి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతాం" అని అన్నారు. అనంతరం వార్డు నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన రాజీవ్ రెడ్డి రాబోయే మున్సిపల్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను, వాటి అమలు పరిస్థితిని ప్రతి గడపకు తీసుకెళ్లాలని, ప్రజలకు వాస్తవ పరిస్థితిని వివరించాలని సూచించారు. అలాగే వార్డులో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, తాగునీరు తదితర స్థానిక సమస్యలను ప్రజలతో కలిసి గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. "ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజాస్వామ్యబద్ధంగా బుద్ధి చెప్పాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలపరచాలి. మన వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలి" అని రాజీవ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com